THE ANDHRAPATRIKA-MADRAS.

ఆంధ్రపత్రిక

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 155 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. శుక్రవారం 5-9-1952 వెల 1 అణా. పోస్టేజి 0-1-2.

ముల్కీ ఉద్యమరూపంలో అరాచకశక్తుల విజృంభణ

సహజ స్వభావ నిరూపణ

—(౦)—

యజమాని కుటుంబ రక్షణకు ప్రాణాలిచ్చిన కుక్క

కూచ్‌బిహార్, సెప్టెంబరు 3: గత ఆదివారం నాడు ఈ దగ్గర విశ్వాసం గల ఒక కుక్క తన యజమానుని కుటుంబంలోని వారిని కాపాడడానికి తన ప్రాణాలు బలి యిచ్చింది. పిల్లలు ఆడుకుంటున్న గదిలోనికి వెళ్లుతున్న ఒక నాగుపాముతో ఈ శునకరాజు ఘోరాఘోరిగా పోరాడి దాన్ని చంపివేసింది. కాని పాముకాటు విష ఫలితాలు త్వరలోనే కనిపించాయి. కుటుంబములోని వారందరూ బాష్పపూరితనయనాలతో చూస్తూ వుండగా అది కొంతదూరం నడచి గుత్తుకొనిపోయి ప్రాణాలు విడిచింది. కృతజ్ఞతాపూర్ణుడయిన యజమాని దానికి వైభవంగా అంత్యక్రియలు జరిపాడు.

ఆధ్యాత్మిక చింతను ఐహిక వాంఛలతో చేర్చి వ్యవహరిస్తేనే మానవజాతికి శాంతి సౌఖ్యాలు

—రాధాకృష్ణన్ ఉద్బోధ

కలకత్తా, సెప్టెంబరు 3: "ఆధ్యాత్మిక వ్యవసాయాన్ని ఐహిక సుఖభోగవాంఛను లగించి, సరిగ్గా వ్యవహరించగల్గినప్పుడు మానవలోకానికి సుఖశాంతులు కల్గుతాయి. భారత ప్రజకు ధ్యేయం అయిన మార్గం ఇదే" అని భారత ఉపరాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు నేడిచ్చట ఒక ఇన్సూరెన్సు కంపెనీ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

వర్తమానకాలంలో ఈ విధం మనుష్యులంతా ఐహికవాంఛలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తూ, ప్రాపంచిక సుఖాల కోసమే ఎక్కువగా ఎగబడి, ఆధ్యాత్మిక జీవన మర్యాదను మరచిపోవడం జరుగుతున్నదని ఆయన అన్నారు. అయితే, ఇండియా ఇన్ని ఒడుదుడుకుల్లోను నిలబడగల్గుతున్నదీ అంటే, అందుకు కారణం, దానికిగల ఆధ్యాత్మిక చింతనమే కారణం అని ఆయన స్పష్టం చేశారు. జీవితాన్ని సరిదిద్దుకొనే విషయంలో ఇండియా ఎవరి దగ్గరకీపోయి, ఆ మార్గం ఏమిటో చెప్పండని సేవించవలసిన అవసరం ఎంతమాత్రం లేదు. మన ధర్మం, మన విశ్వక్షేత్రం, ప్రపంచ నాగరికతలో మనం వెలిగించిన అమృతజ్యోతి, ఇవి అన్నీ ప్రపంచంలో ఇండియా వైశిష్ట్యాన్ని సంరక్షిస్తున్నాయి అని డా॥ రాధాకృష్ణ అన్నారు.

భారతీయుల జీవిత మార్గం ఏదివుందో అది సమగ్రమైనదని భారత ఉపరాష్ట్రపతి స్పష్టం చేశారు. ఆ మార్గం సర్వతోముఖమైనదని గూడా ఆయన అన్నారు. కాయికము, వైజ్ఞానికము, ఉత్సాహ విషయకము అయిన చిత్తవృత్తులను మనం ఎన్నడూ ఉపాంగాల క్రింద జమకట్టలేదు. జీవితం అంటే, ఇవి అన్నీ, ఇంకా మరి కొన్ని కలిసిన ఒక సమగ్ర సుందర కాచపాత్రం వంటిదిగానే మనం భావించాం. భారతీయ తత్త్వం పరిచయం వున్న ఎవరికయినా "అమృతః" అన్న మాట కన్పిస్తుంది. దాని అర్థంఏమిటి? అని ఆయన ప్రశ్నించారు. ఆ ప్రశ్నకు ఆయనే ఈవిధంగా సమాధానం చెప్పారు. "జీవిత లాస్యం, చిత్తతృప్తి, ఆత్మశాంతి, ఈ మూడు మహాతత్త్వాల ఐక్యస్వరూపమే అమృతత్వం అన్నది. ఈ మూడు తత్త్వాలను జీర్ణించుకొని,

(2 వ పేజి చూడుడు)

గ్రాహం ప్రతిపాదనల పద ప్రయోగంలో మార్పు

కొత్తకూర్పుపై భారత పాకిస్తాన్ ప్రతినిధుల పరిశీలన

జనీవా, సెప్టెంబరు 3, కాశ్మీరు నిస్సైనికీకరణ విషయమై సమితి కాశ్మీర్ మధ్యవర్తి డా॥ ఫ్రాంక్ గ్రాహం చేసిన సూచనలలోని పదాల కూర్పు మార్చబడిందని, మార్పుకు లోనైన ఈ సూచనలను పాకిస్థాను భారత రాయబారవర్గాలవారు పరిశీలిస్తున్నారని తెలుస్తున్నది. ఉభయ రాయబారవర్గాలతో డా॥ గ్రాహం యిటీవల జరిపిన సంభాషణల ఫలితంగా కొత్త సూచనలలో పదముల కూర్పును మార్చారు. సూచనల తాత్పర్యంలో యెట్టి మార్పు జరగలేదు:

ఈ సూచనలు, ఈ మార్పులూ రెండూ యింకా రహస్యంగానే వున్నాయి. వీలైతే ఈ వారాంతం లోపుగా ఈ సంభాషణలు ముగించాలని ఉభయ రాయబార వర్గాలవారు కోరిక పడుతున్నారు. ఐనప్పటికీ సంభావణలు ఫలప్రదమయ్యేటట్లు కనిపించితే, అవి [illegible]

[illegible]

కాశ్మీర్ యువరాజుతో జమ్మూ పరిషత్ సంప్రదింపులు

[illegible]

(2-వ పేజీ చూడుడు)

"న్యాయమైన ట్రూమన్ - చర్చిల్ సూచనలను తిరిగిపరిశీలించండి"

పర్షియా ప్రధానికి అచిసన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 3: పెట్రోలు సమస్యా పరిష్కారం నిమిత్తము ట్రూమన్ చర్చిల్‌లు చేసిన సంయుక్త ప్రతిపాదనలను పునః పరిశీలింపవలసిందిగా, అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ పెర్షియా ప్రభుత్వానికి ఈ వేళ విజ్ఞప్తి చేశాడు.

తన దృష్టికి ఆంగ్లో - అమెరికన్ ప్రతిపాదనలు చాలా సమంజసమైనవిగాను న్యాయబద్ధమైనవిగాను కన్పిస్తున్నాయనీ, అటువంటి ప్రతిపాదనలలో రాజకీయమైన షరతు లేవీ తాము విధించి వుంచలేదని, ఆయన స్పష్టం చేశారు.

"నాకు తెలిసినంతలో ఈ ప్రతిపాదనలను గురించి పెర్షియా ప్రభుత్వం ఎట్టి వ్యక్తీకరణలుగాని కోరివుంచలేదు. [illegible] ... యొక్క తాత్కాలిక అవసరాలను గమనపడానికి మాత్రమే ఉద్దేశించబడింది. పెట్రోలు నిల్వలు అమ్ముకొంటే పెర్షియా ప్రభుత్వానికి పుష్కలంగా ధనం సమకూరుతుంది; ఏమ్మి చేసేందుకు దానికి కూడా ఆ ప్టేకాలం పట్టును."

మా ఈ సంయుక్త ప్రతిపాదనలను పెర్షియా ప్రభుత్వం సావధానంగా పరిశీలించగలదని విశ్వసిస్తున్నాము." ఉభయపక్షాలలో ఎవరికో లాభం [illegible]

[illegible]

ముఖ్యమంత్రి కార్య పోలీస్ లాణా పూర్తిగా దగ్ధం

హైదరాబాద్‌లో విద్యార్థులపై కాల్పులు : పోలీసులపై రాళ్లు

బుధవారం సంఘటనలపై పూర్తి విచారణ జరిపిస్తామని రామకృష్ణరావుగారి హామీ

హైదరాబాదు, సెప్టెంబరు 3: గైర్ ముల్కీ ప్రతికూలాందోళన తీవ్రరూపందాల్చింది. విద్యార్థుల ఊరేగింపులు, ప్రదర్శనలు ఎక్కువైనవి. నేటి సాయంకాలం ఈ ప్రదర్శనలపై పోలీసులు కాల్పులుకూడా జరుపవలసి వచ్చింది. ఈ పరిస్థితి కారణంగా హైదరాబాద్, సికిందరాబాదులలోని విద్యాసంస్థలను మూడు రోజులపాటు మూసి వేశారు.

ఇవాళ మధ్యాహ్నం సిటీ కళాశాలవద్ద ముల్కీ ఆందోళన సందర్భంగా నానాహంగామా చేస్తూ హద్దు మీరిపోయిన మూకను చెదరగొట్టుటకై పోలీసులు రెండుసార్లు తుపాకులు కాల్చారు. వాటి ఫలితంగా మూకలో ఒకడు తక్షణం చనిపోయాడు. నలుగురికి బలమైన గాయాలు తగిలాయి. వారిలోనూ ఒకడు ఆసుపత్రిలో మరణించాడు.

సిటీ కళాశాల విద్యార్థులు గుంపులు గుంపులు కట్టుకొని వచ్చి కళాశాలవద్ద సమావేశమై అంతా కలిసి ఊరేగింపుగా వెళ్లుదామని చూచారు. కాని, అదివరకే పోలీసు కమిషనరు నేడు మొదలు వారం రోజులవరకూ ఎలాటి ఊర్వేగాలూ, ఊరేగింపులూ, సభలూ, సమావేశాలూ జరుపరాదని నిషేధాజ్ఞ జారీచేసి యుండినారు. పోలీసులు దాని విషయం విద్యార్థులకు జ్ఞాపకానికి తెచ్చి, చల్లగా చెదిరిపొండని మంచి మాటలతో హెచ్చరించి చూచారు. కాని వారు వినిపించుకోలేదు. అందుమీదట పోలీసులు అజనంమీదబాష్పవాయువు పలుసార్లు ప్రయోగించి చూచారు. అప్పటికి జనం కట్టుకదలలేదు. పైపెచ్చు పోలీసులమీద రాళ్ళు విసరడం మొదలు పెట్టారు. ఆ రాళ్ళ దెబ్బలకు పోలీసుల్లో కొందరు గాయపడ్డారు. పోలీసు బలగంలో అప్పుడక్కడే ఉండిన పోలీసు కమిషనరు, డిప్యూటీకమిషనరుకు కూడా ఆ రాళ్ళ దెబ్బలు కొద్దిగా తగిలాయి.

ఈ మధ్యలో మూకలో కొందరు ఘన్సీమియాన్ బజారు పోలీసు స్టేషనును తగులబెట్టారు. వెంటనే ఫైరింజనును కబురు వెళ్లింది. కబురు అందిన మీదట వాయిగా ఒక ఫైరింజను బయలుదేరి, మంటలార్పే సకల సన్నాహాలతో వస్తూవుండింది. గాని గమ్యస్థానం చేరు లోపల అల్లరిమూక దానిని అటకాయించి, దానిపై రాళ్ళమీద రాళ్ళువిసిరించారు. మరి విధిలేక ఆ ఫైరింజను కొచ్చా వచ్చినదారిని మళ్ళీ పోవలసి వచ్చింది. ఇంతలో ఇంకొక తట్టునుంచి ఇంకొక ఫైరింజను వచ్చింది. కాని దానిమీదకూడా జనంరాళ్లు రువ్వి అటకాయించారు. ఇంజను పనివారికందరికీ మంచి దెబ్బలు తగిలాయి. రాళ్లవానను పొల్పడిన గండు ఇంజను బాగా దెబ్బతిని ఛిన్నాభిన్నమైనాయి. అప్పటికీ ప్రజలు పోలీసులమీద గాల్లురువ్వడం మాన లేదు.

ఇట్టి పరిస్థితిలో, అప్పుడు [illegible]

[illegible]

(2-వ పేజీ చూడుడు)

ఆసుపత్రిపై దాడి

తిరిగి పోలీసుకాల్పులు: కర్ఫ్యూ అమలు

సికిందరాబాదు, సెప్టెంబరు 4: నిన్నటి పోలీసు కాల్పులలో హతులైన ఇద్దరి శవాలూ ఇవ్వనికోరుతూ ఉస్మానియా ఆసుపత్రిపై దాడిచేసిన అల్లరిమూకపై ఇవాళ ఉదయం పోలీసులు తిరిగి కాల్పులు సాగించారు. ఈ కాల్పులలో చాలామంది చనిపోయి వుంటారని తొలివార్తలు సూచిస్తున్నాయి.

హైదరాబాదు సికిందరాబాదు నగరాలలో కర్ఫ్యూ అమలు జరుపుతూ జిల్లా మెజిస్ట్రేటు మీర్జా అహ్మదాలీ బేగ్ గారు ఇవాళ ఉత్తరవు చేశారు.

లాఠీ ప్రయోగాలూ, బాష్పవాయు ప్రయోగాలూ నిరుపయోగంగా తేలిపోయిన తర్వాతనే పోలీసులు నేటి కాల్పులు సాగించారు. అవసరమైతే ఆదుకోవలసిందిగా భారత సైన్యానికి కూడ ఉత్తరువయింది.

నేటి ఉదయం సంఘటన సమయంలో కుమారి పద్మజా నాయుడు (శ్రీ. కే. సరోజినీదేవి కూతురు), హైదరాబాదు కాంగ్రెసు కార్యదర్శి బకరాలీ మీర్జా; కమ్యూనిస్టు నాయకుడు వి. డి. దేశపాండే గార్లు అక్కడనే ఉన్నారు. పోలీసులు నయానా భయానా యెంతచెప్పినా వినక, ఉస్మానియా ఆసుపత్రి ఆవరణం

(3 వ పేజీ చూడుడు)

సెకండరీ విద్యావిధానపరిశీలనకు త్వరలో కమిషన్ ఏర్పాటు

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ గోవిందరాజులు ప్రకటన

మధుర, సెప్టెంబరు 3: మద్రాసు రాష్ట్రమునందలి సెకండరీ విద్యావిధానపరిశీలనకు త్వరలో ఒక కమిషన్ను యేర్పరుస్తారని మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు డా॥ ఎస్. గోవిందరాజులుగారు నిన్న మధురజిల్లా సెకండరీపాఠశాలల ప్రధానోపాధ్యాయ సంఘసభలో ఉపన్యసిస్తూ ప్రకటించారు.

ఉపాధ్యాయులు విద్యాశాఖ డైరెక్టరుకు ఒక విజ్ఞప్తి సమర్పించారు. పాఠశాలలలో సమర్థమునుగూర్చి అర్హులు, సమర్థులు అయిన ఉపాధ్యాయులను లెగినంత మందిని నియమించడాన్ని గూర్చి, సెకండరీవిద్యావిధాన పునర్నిర్మాణమునుగూర్చి ఉపాధ్యాయుల జీతాలు, వార్ధకభృతులనుగూర్చి విచారించడానికి ఒక అడ్‌హాక్ కమిటీని యేర్పరచాలని ఈ విజ్ఞప్తిలో ఉపాధ్యాయులు కోరారు. ఈ విజ్ఞప్తికిసమాధానమిస్తూ డైరెక్టరుగారు ఈ క్రింది విధంగా ఉపన్యసించారు: 60 కోట్ల రూపాయల ఆదాయంలో ప్రభుత్వం విద్యపై $11\frac{1}{2}$ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నది. ప్రభుత్వఆదాయం హెచ్చితే నే గాని విద్యకోరకు యింకా యెక్కువధనం కేటాయించడం సాధ్యం కాదు. ఈ కారణం చేత రాష్ట్రంలో సెకండరీ విద్యావ్యాప్తికి ప్రయివేటు వ్యక్తుల దానధర్మాల కోసం ప్రయత్నించడం అవసరము. ఇంక భాష విషయంలో బాలుని మాతృభాషకు ప్రాధాన్యం యిస్తున్నారు. ఫస్టు ఫారమువరకు మాతృభాషలోనే విద్యాబోధ జరుగుతుంది. తరువాత మాతృభాషను, ఇంగ్లీషును విద్యార్థులు నిర్బంధంగా పఠించాలి. హిందీపఠనం ఐచ్ఛికమై వుంటుంది. ఏ విషయాలు పఠనము న కౌలరకు లాభదాయకంగా వుంటుంది? అనే విషయాన్ని మనం మరచిపోకూడదు. ఉపాధ్యాయులు రాజకీయాల్లో పాల్గొనగూడదు. మత వర్గ విచక్షణలు లేకుండా వ్యవహరించి బాలురకు ఆదర్శప్రాయంగా వుండాలి.

మంత్రుల సంచారం

మద్రాసు, సెప్టెంబరు 4: మదరాసు ప్రభుత్వ సహకారమంత్రి డి. సంజీవయ్యగారు సెప్టెంబరు 8 వ మదరాసులో బయలుదేరి తిరుచినాపల్లి, పుదుక్కోట మొదలగు 11 వ తేదీకి మద్రాసు చేరతారు.

ఆరోగ్యమంత్రి ఎ. బి. షెట్టిగారు 6 వ తేదీన మద్రాసులో బయలుదేరి వెంగుర్లా, పశ్చిమకోస్తా పర్యటించి 14 న మద్రాసుకు చేరుతారు.

తాలూకా బోర్డుల పునరుద్ధరణ

ప్రభుత్వ సంకల్పం గురించి స్థానిక శాఖామంత్రి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 4: "ఎలిమెంటరీ విద్య, గ్రామ రస్తాలు, బావులు మొదలగు గ్రామనీటి సౌకర్యాలనిర్వహణ తాలూకా బోర్డుల క్రింద కట్టునిట్టముగ నిర్వహించ బడగలవని నా అభిప్రాయం. అంత మాత్రం చేత జిల్లా బోర్డులను పూర్తిగా రద్దు చేయాలని నా ఉద్దేశ్యం కాదని" స్థానిక పాలన మంత్రి శ్రీ శంకర రెడ్డిగారు అన్నారు.

తాలూకాబోర్డుల పునర్నిర్మాణం గురించి లోగడ ప్రకటించబడిన వార్తవల్ల విర్పడిన అనుమానమును నివృత్తి చేస్తూ తాలూకా బోర్డులను పునర్నిర్మించే పక్షంలో జిల్లా బోర్డులకు చేతినిండా పని కల్పించే నిమిత్తం పూర్వంవలెనే రోడ్ల నిర్మాణం, నిర్వహణ బాధ్యతను జిల్లా బోర్డులకు వప్పగించక తప్పదని మంత్రి గారు అన్నారు.

గుంటూరు పురపాలకసంఘాల ఎన్నికల నిలుపుదల

సభ్యుల దరఖాస్తుపై హైకోర్టు ఉత్తరువు

మదరాసు, సెప్టెంబరు 4: గుంటూరు పురపాలక సంఘ సభ్యులు శ్రీ రత్న సభాపతిరావు మరి 11 గురు మదరాసు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ దరఖాస్తును న్యా॥ పళ్లీ, యస్. కృష్ణస్వామినాయుడుగారు నిన్న అడ్మిట్ చేసుకొని దరఖాస్తు విచారణ పరిష్కారమయ్యే వరకు గుంటూరు మునిసిపల్ ఎన్నికలను తాత్కాలికంగా ఆపు చేస్తూ ఉత్తరువు జారీ చేశారు.

గుంటూరు మునిసిపాలిటీలో ఆదివరకు వైస్‌ఛేర్మను అతని వద్దను 27-3-52 వ తేదిని వార్డుల విభజనను గూర్చి కొన్ని సిఫార్సులను చేస్తూ ఒక తీర్మానం గావించి యుండినారు. తరువాత 18-6-52 వ తేదీని కౌన్సిలు వారు పై తీర్మానమును రద్దుచేసినప్పటికని ప్రభుత్వం పెండింగ్ తీర్మానములోని సూచనలను అమలుపరచి ఎన్నికలు జరుపవలసినట్లు జిల్లా మునిసిపాలిటీల చట్టం సెక్షను 43 అనుసరించి ఒక ప్రకటనను జారీచేసింది. వార్డుల పునర్విభజనను విషయంలో పురపాలక సంఘం ఆమోదంలేనిది ప్రభుత్వం జిల్లా మునిసిపాలిటీలచట్టం సెక్షను 43 క్రింద ఎన్నికల జరుపగుని ప్రకటన చేయుటానికి హక్కు లేదని వార్డుల విభజన సక్రమంగా జరుగలేదని అందువల్ల ఎన్నికలను ఆపు చేయవలసిందని పిటిషనర్లు తమ దరఖాస్తులో కోరారు. న్యా॥ కృష్ణస్వామినాయుడుగారు దరఖాస్తును దాఖలు చేసుకొని పైన తెలిపిన ప్రకారం గుంటూరు మునిసిపల్ ఎన్నికలను తాత్కాలికంగా ఆపుచేస్తూ ఉత్తరువుచేశారు.

పిటిషనర్ల తరఫున న్యాయవాదులు శ్రీ నేతి సుబ్రహ్మణ్యం, శ్రీ జమ్ముల మనిక వెంకటకృష్ణశర్మగార్లు వాదించారు.

రాష్ట్రీ [illegible] నివారణనిధికి మదరాసు కార్పొరేషను రు 10000 విరాళం యివ్వడం మదరాసు ప్రభుత్వం ఆమోదించింది.

తాహత్తుకుమించినఖర్చు

వివిధ రాజ్యాల ఆర్థిక విధానాలపై ప్రపంచ ద్రవ్యనిధి తీవ్ర విమర్శ

మెక్సికోసిటీ, సెప్టెంబరు 3: ప్రపంచంలో వివిధ రాజ్యాలవారున్నూ ద్రవ్యోల్బణాన్ని అరికట్టాలి. లేదా వర్తక వాణిజ్యాలను, ద్రవ్యమారకాలను కుదించుకోవలసి వస్తుంది. అని అంతర్జాతీయ ద్రవ్యనిధివారు నేడు ఒక హెచ్చరిక చేశారు:

ప్రపంచం నిజంగా పైన చెప్పిన పరిస్థితి నే ఎదుర్కోవలసి వచ్చిన పక్షంలో ప్రస్తుతం వున్న అంతర్జాతీయ వ్యాపారం, చెల్లింపులు మొదలైన కొమాటం అంతా ఇప్పటికన్నా అర్థాన్నం కాకతప్పదని గూడా ఈ నిధివారు తెలియజేస్తున్నారు.

అంతర్జాతీయ యుద్ధానంతరం ఈ ఏడు ఏండ్లలోను వర్తకవాణిజ్యాలు అనుకున్నంతగా పెరగకపోవడం నిజంగా విషాదకరమైన సంగతి అంటూగూడా ఈ నివేదిక పేర్కొంటున్నది. అనీకాక ద్రవ్యనిధి సప్తమ వార్షికనివేదికలో ఈ విషయాలు ముఖ్యంగా పేర్కొనబడినాయి. అంతేకాక, టారిఫ్ నిర్బంధాలు, జర్మనీ జపానుల పోటీ మొదలైన అంశాలను గూర్చిన చర్చ గూడా ఇందులో వుంది. ప్రపంచంలో అనేక దేశాలు తమ తాహత్తు మించిన వ్యయానికి దిగడంవల్ల గూడా అంతర్జాతీయ ఆర్థిక స్థితిగతి తప్పుతున్నదని ఈ నిధివారు భావిస్తున్నారు.

ఇక ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి వీరు సూచిస్తున్న మార్గం ఇది. భోగ్యవస్తువుల వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజోపయోగ వస్తు సంచయోత్పత్తిని కుదించాలి. ఈ విషయాన్ని ప్రజలకు నచ్చజెప్పాలి.

కన్నతండ్రికే భారమైన 'ముగ్గురు కొడుకులు'

ఇంఫల్, (మణిపూరు) సెప్టెంబరు 3: ఇక్కడికి నాలుగు మైళ్ళ దూరములోవున్న గ్రామంలో ఒక ముసలివాడు తన కుటుంబాన్ని భరించలేక 7, 5, 3 సంవత్సరముల వయస్సుగల తన ముగ్గురు చిన్నకుమారులను యితరులకు యిచ్చివేశాడు. ఇతడు ఈ పిల్లలను మార్కెటులో ఒక మూలకు తీసుకొనివెళ్ళి తన పిల్లలను రక్షించాల్సిందని వర్తకులను దీనంగా ప్రార్థించాడు. వర్తకులకు జాలిపుట్టి ఈ పిల్లలను రక్షించడానికి వప్పుకొన్నారు. తమను విడదీస్తూవుండగా రుదు ఏడ్చాడు. ముసలి ఏడుస్తూ ఇవతనుంచి పోయాడు.

రాష్ట్రనిర్మాణ సమస్యా విచారణకు ఆంధ్ర కాంగ్రెస్‌వాదుల సమావేశం

అక్టోబరులో జరగ్గలదని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, సెప్టెంబరు 4: "ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సందర్భమున రాష్ట్ర కాంగ్రెసు, శాసనసభ్యుల పరిషత్తు సమావేశం మద్రాసు అసెంబ్లీ సమావేశ సమయమున బహుశః అక్టోబరు రెండవ వారంలో మద్రాసులో సమావేశం కాగలదు. అప్పుడు మద్రాసు విషయంలో రాష్ట్ర కాంగ్రెసు గతంలో చేసిన తీర్మానాలను, ప్రస్తుత పరిస్థితిని సమాలోచన చేసి భవిష్యత్తు కర్తవ్యాన్ని నిర్ణయించగలము" అని ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారు విజయవాడ నుంచి వచ్చిన తర్వాత ఇవాళ ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు.

ఆంధ్రరాష్ట్ర సత్యాగ్రహ కార్యదర్శి, నేతి నలపతి, ఆర్. వి రామకృష్ణంరాజుగారలు ఇవాళ మధ్యాహ్నం రాష్ట్ర నిర్మాణ సందర్భాన ఆంధ్రప్రదేశ కాంగ్రెసు అగ్రనాయకులు నీలం సంజీవరెడ్డిగారిని చూచి సంప్రదింపులు జరిపారు. కిసాన్ ప్రజాపక్షపు శ్రీ స్వామి సీతారాం, సంజీవరెడ్డి విశ్వనాథం, కృషికార్లోకపార్టీ యిూ ఆమోదం తెలిపినందున అది ప్రాతిపదికగా ఏకాభిప్రాయాన్ని సాధించవలెననే యత్నం జరుగుతున్నది. కిసాన్ ప్రజాపక్ష ప్రాతిపదికగానే ఈవిధి సంప్రదింపులు జరిగినటుల తెలుస్తోంది.

సమితి సభ్యత్వం

14 రాజ్యాల దరఖాస్తులపై భద్రతాసంఘ నిర్ణయం

యునైటెడ్ నేషన్స్, సెప్టెంబర్ 3: ఒక సప్తాలుగు రాజ్యాలను ఏకమొత్తంగా సమితిలో చేర్చవలసిందని సోవియట్ రష్యా ప్రతిపాదనను భద్రతా సంఘం ఓడించింది. హాలెండ్, టర్కీ, అమెరికా, చిలి, గ్రీసు ప్రతినిధులు ఏ దేశానికి సమితిలో ప్రవేశం కల్గించినా వాటి యోగ్యతాయోగ్యతలను బట్టి కల్గించవలసింటానని నొక్కి చెప్పారు.

పార్వతీపురంనుంచి అసెంబ్లీకి ఉపఎన్నిక

కురుపాం రాజాగారి మృతివల్ల మదరాసు అసెంబ్లీలో ఏర్పడిన ఖాళీకి కాంగ్రెసు అభ్యర్థిని పోటీపెట్టదలిచి నామునీ సెప్టెంబరు 20 వ తేదీన ఆంధ్ర ప్రదేశ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో అభ్యర్థి నిర్ణయం జరుగగలదనీ ఆంధ్రప్రదేశ కాంగ్రెస సంఘ అధ్యక్షులు సంజీవరెడ్డిగారు ఆంధ్ర పత్రిక ప్రతినిధికి చెప్పారు.

మున్సిపలు ఎన్నికల్లో కాంగ్రెసు పోటీచేసేచోట నిర్విరోధంగా నెగ్గగలదని సంజీవరెడ్డిగారు అన్నారు

గంటల పంచాంగం

నందన సంవత్సర భాద్రపద బ॥ ద్వితీయ 1952 సం॥ సెప్టెంబరు 5 శుక్రవారం ద్వితీయ రా 2-10 పూర్వా ప 8-48 వర్జ్యం సా 5-23 ల 6-56 కు.

బ తృతీయ సెప్టెంబరు 6 శనివారం తృతీయ రా 11-28 ఉత్త ఉ 6-31 వర్జ్యం సా 5-36 ల 7-5 కు.

ఆంధ్రపత్రిక

నందన సం॥ భాద్రపద బ॥ ద్వితీయ శుక్రవారం

గైర్ ముల్కీ ఆందోళన

'హైదరాబాద్ హైదరాబాదీయులకే' అనే నినాదం నిరపాయకరమైందిగానే కన్పిస్తుంది. హైదరాబాద్‌లో హైదరాబాదీయులదే అన్నింటపైచెయ్యిగా వుండాలనే వారి వాంఛ సహజమైందిగానే స్ఫురిస్తుంది. హైదరాబాదీయుల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి రాజకీయ సాంస్కృతిక వికాసానికి అవకాశంలేని హైదరాబాదు ఎందుకు అనేవాదం న్యాయసమ్మతమైనట్లే తోస్తుంది.

నిరపాయకరమైన ఈ నినాదాలు, సహజమైన వాంఛలు, న్యాయమైన వాదాలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులను ...

మహిళాసభను చెదరగొట్టారు. ఇట్టి చర్యలు ఎవరి సభ్యతకు నిదర్శనం? ఈ అల్లరులు పూర్తి అయిన తరువాతి ఫతే మైదానంలో జరిగినబహిరంగ సభలో ఉపన్యసించిన నాయకులు ఈ చర్యలను ఖండించక పోవడం ఆశ్చర్యంగా వుంది. ప్రభుత్వ బాధ్యతలను గురించి హెచ్చరికలు చేయదల్చిన ఈనాయకులు విద్యార్థులకు శక్తవ్యాన్ని బోధింపలేక పోయినారు.

గైర్ ముల్కీల ప్రతికూల ఉద్యమానికి, ఆ ఉద్యమం శాంతియుతంగా సాగినంత వరకు ఎవరికీ ఎట్టి అభ్యంతరము వుండి వుండదు. సింహళం, దక్షిణ ఆఫ్రికాలలోని భారతీయులపట్ల ఆదేశాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకూ, ముల్కీ ఉద్యమ నాయకులు అనుసరిస్తున్న విధానానికి ఆట్టే తేడా లేదు. అయినా ఈ ఉద్యమాన్ని సమర్థిస్తూ రామాచారిగారు చేసిన ప్రకటనను కూడా ఆక్షేపించవలసిన ... కానీ ఉద్యమాన్ని ప్రారంభించే ముందు అట్టి ఉద్యమాన్ని అదుపులో పెట్టగల సామర్థ్యం ఉన్నదో లేదో తెలుసుకొనక ఉద్యమాన్ని ప్రోత్సహించి, వెనక వుండి నడుపుతున్న వారి వైఖరిని ...

జినీవా చర్చలు

[1 వ పేజీ తరువాయి]

రేపు జరుగుతవి. నిన్న డాక్టర్ గ్రాహాము యువరాజును కలుసుకొని జమ్మూ పరిస్థితులను గూర్చి సంభాషించారు.

పాకిస్తానుకు భారతదేశ హెచ్చరిక

డాన్ పత్రిక వ్యాఖ్య

కరాచీ, సెప్టెంబరు 3: పాకిస్తాన్ కాంగ్రెసువారు యుద్ధ విరామ గీతను దాటివచ్చినట్లయితే పాకిస్తాన్ భారతదేశాల మధ్య యుద్ధం వస్తుందని భారతప్రభుత్వం చేసిన ప్రకటనపై డాన్ పత్రిక ఈక్రిందివిధంగా వ్యాఖ్యానించింది. "మళ్లీ భారత ప్రభుత్వం యుద్ధభీతి కల్పిస్తున్నది. ... పాకిస్తాను లొంగదు."

ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుని యుద్ధోన్మాదం

పాకిస్తానుకు సర్దార్ ఇబ్రహీం హెచ్చరిక

కరాచీ, సెప్టెంబరు 3: కాశ్మీరులో తిరిగి యుద్ధం ప్రారంభించడానికి పాకిస్తాను ఆజాద్ కాశ్మీర్ ప్రజలకు అనుమతియివ్వాలని జమ్మూ, కాశ్మీరు ముస్లిమ్ కాన్ఫరెన్సు అధ్యక్షుడు సర్దార్ ఇబ్రహీం నేడు ఇక్కడ కోరారు.

రాధాకృష్ణన్ ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

నిర్భర శాంతిస్వార్థితో మానవ్యక్తే అమృతుడు. ... అత్మ్యపదార్థం అన్న వస్తువు ఒకటి వున్నదని మీకు అందరికి తెలిసింది. ... ప్రపంచంలో ఎన్నో సత్యాలు అనుగుణంగా, అట్లాగే మనమూ అనుగుణంగా వుంటాం.

సమితి బాల బాలికల క్షేమనిధి సంఘం

భారతదేశాని కివ్వదగు వైద్యసహాయంపై పరిశీలన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3: ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ బాల బాలికల క్షేమనిధిసంఘం అక్టోబర్ మాసంలో సమావేశమైనప్పుడు భారతదేశానికి ఇవ్వదగు వైద్యసహాయాన్ని గురించి నిర్ణయిస్తారు.

భారతదేశంలో వివిధప్రాంతాలకు సెంబర 700 ప్రసూతి, శిశుసంరక్షణాలయాల నుంచి, ఆసుపత్రి సామగ్రి కోసం, మందులకోసం దరఖాస్తులు వచ్చాయి. ఇదిగాక హైదరాబాదు రాష్ట్రంలో పిల్లల ఆరోగ్యాభివృద్ధుల కోసం దాదాపు రూ 8 లక్షల ఖర్చు చేసే కార్యక్రమం తయారైవున్నది. ...

1953 సంవత్సరంలో భారతదేశంలోని కరువుప్రాంతాల పిల్లలకోసం ప్రత్యేకంగా 750 టన్నుల పాలపొడి, 1500 టన్నుల బియ్యం మంజూరు చేయాలని అంతర్జాతీయ సంఘానికి భారతసు చేశారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులు సర్వోదయకార్యక్రమం

స్థానం కల్పించే అవకాశంపై దేప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 2: కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమంలో వార్తా విద్యా ప్రచారానికి, కుటీర పరిశ్రమల ప్రోత్సాహానికి కూడా ఏ విధంగా స్థానం కల్పించాలో ఆలోచిస్తున్నామని ప్రాజెక్టుల ముఖ్య పరిపాలకుడు శ్రీ యస్. కె. డే నేడు మా విలేఖరితో చెప్పారు. ...

హైదరాబాద్ విద్యార్థులపై పోలీస్ కాల్పులు

(1 వ పేజీ తరువాయి)

విస్తృత తీర్మానం చేయుమని కోరారు. సభవారు సడిచప్పుడు లేకుండా సభాస్థలినుంచి కోఠీలోపలికి సురక్షితంగా వెళ్లిపోయారు. ... పోలీసు కాల్పుల విచారణకు ఒక నిష్పాక్షిక సంఘాన్ని నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ సభవారొక తీర్మానము చేశారు. దేశపాండేగారు పోలీసు కాల్పులను గట్టిగా ఖండించారు. ...

పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ పి. కె. మోనప్పగారు అల్లర్లు జరిగిన స్థలానికి వెళ్ళి, చూచి ఇంకా అక్కడ మిగిలియున్న జనాన్ని ఇండ్లకు వెళ్ళిపొమ్మని కోరారు. ...

రేపు 4-వ తేదీ నుంచి 6 వ తేదీ దాకా మూడురోజులు ప్రభుత్వ కళాశాలలూ పాఠశాలలూ అన్నీ మూసివేయవలెనని ప్రభుత్వంవారు ఇవాళ ఉత్తరవు చేశారు. ...

అల్లరిమూక రాత్రి దాదాపు 10 గంటలదాకా వీథుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ, వీథి దీపాల బల్బులు పగుల గొడుతూ, వచ్చే పోయే కార్లమీద రాళ్లు విసురుతోంటూ నానా అల్లరి చేస్తూఉండింది.

పోలీసుల కాల్పులపై విచారణ జరిపిస్తాం

రేడియోలో ముఖ్యమంత్రి ప్రసంగం

నేడు జరిగిన కాల్పులను గురించి ప్రభుత్వం రిటైరుడు న్యాయవిచారణ ...

విద్యార్థులు ఇకముందైనా ఇటువంటివాటికి దిగితే మంచిగాదు, ... స్వార్థానికి ఉపయోగించుకుంటారు."

"ఇదంతా కమ్యూనిస్టులూ, రజాకార్లపని"

సోషలిస్టు నాయకుని అభిప్రాయం

హైదరాబాదు, సెప్టెంబరు, 4: జాతి ద్రోహులూ, సంఘ ద్రోహులూ కొందరు కలిసి, విద్యార్థుల పేరిట, ఈ అవకాశాన్ని దొరకపుచ్చుకొని, ఉద్రిక్తతను ... విద్యార్థులను కోరారు.

ఈ అల్లర్లకు అసలు కారణం విద్యార్థులు కారని ... ఒక రాష్ట్రీయ వర్తకుల ... జరిగిన ప్రదేశాలలో పర్యటించి వచ్చిన పిమ్మట తమ అభిప్రాయం వెల్లడించారు.

రామాచారిగారి ప్రకటన

ఉద్యమ విరమణకు షరతుల వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 3: గైర్ ముల్కీ ఉద్యోగుల నందరినీ ఇదిగో ఈ గడువులోపల ఇండ్లకు పంపించివేస్తామనీ, నిర్ణయాలు గల ముల్కీలకందరికీ తప్పక ఉద్యోగాలు చూపిస్తామనీ ప్రభుత్వంవారు స్పష్టం గా హామీ యివ్వాలని మాజీమంత్రియున్ను, ప్రస్తుత శాసనసభ్యులున్ను అయిన జి. రామాచారిగారు ఇవాళ కోరారు. హైదరాబాదీయుల ప్రాథమిక హక్కులను కాపాడే ఏకైకపరమార్థంతో నెలకొల్పబడిన 'హైదరాబాదు హితరక్షా సమితి' అనే సంస్థకు రామాచారిగారు అధ్యక్షులు.

నేటి ఉదయం, పత్రికా ప్రతినిధుల సభలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇట్లన్నారు: "మేము కోరుతున్నదల్లా హైదరాబాదు కన్న బిడ్డలకు న్యాయం ప్రసాదించమనిమాత్రమే. ..."

ఈజిప్టుమార్పులు: అమెరికా సంతృప్తి

విదేశాంగశాఖా కార్యదర్శి డీన్ అచిసన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 3: ఈజిప్టులో ఒక క్రొత్తశకం ప్రారంభమై ఈజిప్టుతో క్రొత్త సహకారం ప్రారంభం కాగలదని తాను ఆశిస్తున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. ...

ఎ. ఐ. సి. సి. ఇండూరు సమావేశం

పాలిక అనధికార తీర్మానాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: రేపు ఇండోరులో జరిగే అ. భా. కాంగ్రెసుకమిటీ సమావేశంలో 28 అనధికార తీర్మానాలు చర్చకు వస్తాయి; ప్రభుత్వోద్యోగులకూ, ప్రైవేటు వ్యాపార పారిశ్రామిక సంస్థలలో పని చేసే ఉన్నతోద్యోగులకూ ఇవ్వతగిన గరిష్ఠ వేతనాలను నిర్ణయించే నిమిత్తం ఒక కమిషన్‌ను నియమించాలని కోరుతూ అస్సాం ప్రతినిధి కె. ఎమ్. త్రిపాఠీగారు దాఖలు చేసిన తీర్మానానికి ప్రథమస్థానం లభించింది.

భారతదేశాన్ని క్షేమరాజ్యంగా రూపొందించేందుకు వీలుగా రాజ్యాంగంలో తగిన మార్పులు చేయాలనీ, ... ఒరిస్సా ప్రతినిధి బిశ్వనాథ్ దాస్ గారు దాఖలు చేసిన తీర్మానానికి ద్వితీయస్థానం లభించింది. ...

జాతీయ నాయకులపేర్ల దుర్వినియోగం

మదరాసు, సెప్టెంబరు 3: జాతీయ నాయకులు మహాత్మాగాంధి, పండిత జవహరలాల్ నెహ్రూ మున్నగువారి పేర్లు హోటళ్లు వ్యాపారస్థలాలు, పేర్ల క్రిందను ... ప్రభుత్వం తీసుకొంటున్నదని తెలుస్తోంది.

ఉద్యోగ వార్తలు

మదరాసు, సెప్టెంబరు 4: ఈక్రింది వారిని తాత్కాలికంగా డిప్యూటీ ...

సంపాదకునకు లేఖలు

విజయవాడలో బహిరంగ సభలకు స్థలాభావం

ఆర్యా! విజయవాడలో ఏదైనా బహిరంగసభ జరిగితే గవర్నరుపేటలో అన్సారీపార్కులోనో, పాతపేటలో అయితే గాంధి పార్కులోనో తప్ప సాధారణంగా జరుగుట చూస్తున్నాము. ...

గాంధి మునిసిపలు హైస్కూలు ఆవరణ బహిరంగ సభలకు విశాలంగా ఉంటుంది. ... ఆవసరాన్ని గుర్తించి వెంటనే ప్రభుత్వం యీ నిషేధాన్ని రద్దు చేయాలని కోరుతున్నాను. ...

విజయవాడ — మూర్తి

గృడ్లపై అమ్మకం పన్ను

ఆర్యా, మన దక్షిణ భారతంలో ముఖ్యముగా ఆంధ్ర, తమిళ ప్రాంతాలలో అభివృద్ధిచెందుతూవున్న గ్రుడ్ల పరిశ్రమకు ప్రోత్సాహమీయవలసిందిగానూ, సదరు గ్రుడ్లు ఆత్యవసర ఆహారవస్తువుగా పరిగణించి, రవాణా సౌకర్యాలు కలుగజేసి, గ్రుడ్లఅమ్మకంమీద పన్ను లేకుండా చేయవలసిందిగానూ, ... కాబట్టి మద్రాసుప్రభుత్వంవారు యీ గ్రుడ్లను జీవితావసర వస్తువుగా పరిగణించి, వెంటనే సదరు గ్రుడ్లను అమ్మకంపన్నునుండి మినహాయించవలసిందిగా కోరుచున్నాను.

వీరవాసరం: — ఎ. అప్పారావు

పెదనందిపాడు ప్రాజెక్టు

టూ-బెంగాల్ భారతసరిహద్దున పాక్ సేనలు

విదేశాల్లో వున్న ఫరూకు రాజు ఆస్తి

ట్రాక్టర్ల ప్రదర్శనం

చేనేతపరిశ్రమకు రక్షణ

కేంద్రప్రభుత్వ వైఖరిపట్ల అసంతృప్తి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 3: ఖాదీ వస్త్రాలు చేనేతను చేసేందుకు ప్రత్యేకించుట గురించి ఇండియా ప్రభుత్వ వాణిజ్య మంత్రి చూపుతున్న నిర్లక్ష్యంపట్ల చేనేత పరిశ్రమ ప్రతినిధులు తీవ్ర అసమ్మతిని వెల్లడించారు. కృష్ణా జిల్లా చేనేత కాంగ్రెసు, గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసు, పెడన చేనేత సంఘ కార్యదర్శులు యూనియన్ వాణిజ్యమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, మదరాసు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారికి అసమ్మతి తెలుపుతూ టెలిగ్రాములను పంపారు.

ఆంధ్ర వాణిజ్యమండలిలో ఉపన్యసిస్తూ చీరెలు, ధోవతులు నేయకుండా మిల్లులను నిరోధించటం సాధ్యం కాదని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు. ఇదే గాక మదరాసు ప్రభుత్వంవారు కోరుతున్నట్లు చీరెలు, ధోవతుల నేతను చేనేతవారికి రిజర్వు చేయటానికి వీలు లేదని కూడా వారు చెప్పారు.

"విదేశీప్రత్తితో తయారైన నూలు ఎగుమతులను కూడా ఆపాలి"

నెల్లూరు, ఆగస్టు 28: చేనేత కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య యం. యల్. ఎ. ...

... అనుకొన్నాము. కాని భారత ప్రభుత్వనిర్ణయం వేరుగా వచ్చింది. వెంటనే మద్రాసుప్రభుత్వం జోక్యం కలిగించుకొని, విదేశీప్రత్తితో తయారైన నూలు ఎగుమతులను కూడా నిలుపు దల చేయించవలెను"

క్రీడారంగం

రత్నం స్మారక చదరంగం పోటీలు

మద్రాసు, సెప్టెంబరు 4: సెన్స్ట్రల్ ఆంధ్ర మహాసభవారు నిర్వహిస్తున్న రత్నం స్మారక చదరంగం పోటీలో నిన్న బి. ఎస్. వైద్యనాథన్ 2-1 తో జి. కుటుంబరావుపై గెల్చాడు. ఎం. జె. ఆశీర్వాదం ఆర్. గణపతితో ఒక గేము ఓడిపోయాక పోటీనుంచి విరమించుకొన్నాడు. ఇక ఈ పోటీలలో ఎ. వి. శ్రీరాములు టి. ఎస్. కృష్ణన్, వైద్యనాథన్, గణపతి సెమీ ఫైనల్స్ ఆడవలసివుంది. సెమిఫైనల్స్ లో మొదటి ఇద్దరు ఫైనల్స్‌లో ఆడతారు. ఫైనల్సు 6వ ఆరంభం కావలసివుంది.

ఇంగ్లాండు 11 గురితో ఇండియా క్రికెట్ మాచ్

హేస్టింగ్సు, సెప్టెం 3: ఇంగ్లాండు 11 గురికీ, ఇండియా టీముకీ సెషిక్కడ ఫెస్టివల్ క్రికెట్‌మాచ్ ఆరంభమైంది. ఇండియా ఆట ప్రారంభించి, 222 పరుగులకు అందరూ అవుటయి మొదటి ఇన్నింగ్సు ముగించారు.

తర్వాత ఇంగ్లాండు టీము ఆడి, ఆట ముగిసే సరికి 2 వికెట్లకు 87 పరుగులు చేశారు.

ఇండియా తరఫున గయక్వాడ్, మంత్రి ఆట ప్రారంభించి 58 పరుగులు చేసేసరికి మంత్రి అవుటయాడు. ఆటని తర్వాత ఆడిన మంజ్రేకర్ కూడా మరుసటి ఓవర్‌లో వెళ్ళిపోయాడు. ...

... గయక్వాడ్ 2 గంటలలో 132 పరుగులు చేర్చాడు. ...

టేబుల్ టెన్నిస్ ఎగ్జిబిషన్ మాచ్

కాంగ్రెసు వాలంటీర్లపై అభాండం

ప్రధాని నెహ్రూకు హైదరాబాదు కమ్యూనిస్టుల ఫిర్యాదు

హైదరాబాదు, సెప్టెంబరు 2: కాంగ్రెసు వాలంటీర్లు తమ ప్రతిపక్షాలను విచ్చలవిడిగా కొల్లగొట్టి బాధ చేస్తున్నారనీ, దయయుంచి యిందులో జోక్యంకలిగించుకొని ఉప ఎన్నికలు ఏ అంతరాయమూ లేకుండా స్వేచ్ఛగానూ న్యాయంగానూ జరిగేటట్లు చూడవలసి పార్లమెంటు ఉభయ సభల్లోని కొందరు హైదరాబాదు కమ్యూనిస్టు సభ్యులూ, సంస్థాన శాసన సభలోని మరికొందరు కమ్యూనిస్టు సభ్యులూ కలసి ప్రధాని నెహ్రూకు తంతిద్వారా ఫిర్యాదు చేశారు.

జనగామ తాలూకాలో ప్రజల కడగండ్లు

జనగామ, సెప్టెంబరు 2: తాలూకా కాంగ్రెసు కార్యదర్శి జగన్నాథరెడ్డిగారు ఇట్లు తెలుపుతున్నారు: "వర్ష ఋతువు ఆరంభమైనదిలగాయతు నేటిదాకా ఈ తాలూకాలో సంతృప్తికరమైన వర్షాలు లేక చాలచోట్ల పైర్లు పెట్టనే లేదు. పెట్టిన కొన్ని పైర్లు కూడా ఎండిపోతున్నవి. మాగాణీ పైర్ల విషయములో కూడ బావుల వసతిగల ఎవరో కొందరు మాత్రమే బావుల క్రింద సాగుచేసిరి. కాని ఆ బావులు కూడ ఊటలెగ్గి నీళ్లు అందనందున పైర్లు ఎండి ... తాలూకా పరిస్థితులు చాలా విషమించును."

జనగాంలో కౌలుదార్ల సంఘం

జనగాం, సెప్టెంబరు 1: ఛాయదేవర విశ్వనాథంగారు అధ్యక్షులుగా, రంగరాజు వెంకటేశ్వరరావుగారు కార్యదర్శిగా జనగాం తాలూకా కౌలుదార్ల సంఘం శాశ్వతంగా ఏర్పాటు గావింపబడింది. ఈ సంఘంవారు అతిత్వరలోనే హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షులు స్వామి రామానందతీర్థగారి అధ్యక్షతను ఒక పెద్ద కౌలుదార్ల సభనేర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు.

కొరియా యుద్ధంలో కమ్యూనిస్టుల కష్టాలు

టోక్యో, సెప్టెంబరు 3: కొరియాలో అగస్టులో జరిగిన యుద్ధంలో కమ్యూనిస్టులు 10052 దాకా క్షతగాత్రులైనట్లు అమెరికన్ అష్టమ సైన్యంవారు అంటున్నారు.

ఇందులో 5028 మంది యుద్ధరంగాల్లోనే చనిపోయారు. 4900 మంది క్షతగాత్రులు అయిపోయారు. 50 మంది ఖైదీలుగా చిక్కారు.

ప్రస్తుతం కొరియాతీరం అంతా ప్రచండమైన తుఫాను గాలులకు గురియైవుంది. అందువల్ల విమాన దండయాత్రలు కొంత తీవ్రత తగ్గాయి. అయినా నిన్న టెరోజావ సమితి విమానాలు సినాన్ జూ మీద దాడిచేసి వచ్చాయి.

మలబార్ టెనెన్సీ చట్ట సవరణ బిల్లు

మదరాసు, సెప్టెంబరు 4: మలబార్ టెనెన్సీచట్టములోని కొన్ని లోపాలను సవరిస్తూ ఒకబిల్లు కొట్టి త్వరలోనే ప్రవేశపెట్టబడునని న్యాయమంత్రి శ్రీ కుట్టికృష్ణనాయర్ అన్నారు.

మలబార్‌లో ఆర్డినెన్సు జారీచేయవలసిన పరిస్థితులు ఏర్పడలేదని, ...

మానసరోవరానికి భారతీయ యాత్రికులు

బ్రిటన్ ఆయుధోత్పత్తి కార్యక్రమ ఖర్చు

కార్మిక సంఘాలసభ ఆమోదం

మార్గెట్, సెప్టెంబరు 2: ఆయుధోత్పత్తి కార్యక్రమంకింద ఖర్చు తగ్గించాలంటూ, వామపక్షంవారు ప్రతిపాదించిన రెండు తీర్మానాలను ప్రిటిష్ ట్రేడ్స్ యూనియన్ కాంగ్రెసు ఈవేళ త్రోసివేసింది; ఈ రెండు తీర్మానాలలో ఒకటి ఎక్స్‌ప్రెషనల్ ఇంజనీర్ల ట్రేడ్ యూనియన్ చే ప్రతిపాదించబడి కమ్యూనిస్టులచే బలపరచబడింది. రెండవదానిని ఎమాల్గమేటెడ్ ఇంజనీరింగ్ యూనియన్‌వారు ప్రతిపాదించారు. మొదటి తీర్మానానికి వ్యతిరేకంగా 6,011,000 వోట్లు పడాయి; అనుకూలంగా 1,887,000 వోట్లు మాత్రమే వచ్చాయి.

రెండవ తీర్మానానికి వ్యతిరేకంగా 6,075,000 వోట్లు, అనుకూలంగా 1,801,000 వోట్లు వచ్చాయి.

... బ్రిటన్ తన శక్తిసామర్థ్యాలు ఏలిచ్చినంత మేరకు ఈ ఆయుధోత్పత్తి కార్యక్రమాన్ని కొనసాగించి తీరవలసిందేననీ అంటూ అధిష్ఠాన వర్గం చేసిన ఒక ప్రకటనను మహాసభ ఆమోదించింది. ఈ ప్రకటనకు అనుకూలంగా 5,597,000 వోట్లు, వ్యతిరేకంగా 1,450,000 వోట్లు వచ్చాయి.

క్రిమి యుద్ధాన్ని నిషేధించే నిమిత్తం ఐక్యరాజ్య సమితి అధ్వర్యాన అంతర్జాతీయ ఒడంబడిక ఒకటి జరగాలని కోరుతూ సైంటిఫిక్ వర్కర్ల అసోసియేషన్ ప్రతిపాదించిన తీర్మానం, అధిష్ఠానవర్గం అభిమతానికి విరుద్ధంగా, ఆమోదించబడింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 3,797,000 వోట్లు వ్యతిరేకంగా 3,528,000 వోట్లు వచ్చాయి.

ప్రభుత్వం ... ట్రేడ్ యూనియన్ ఉద్యోగులపట్ల ప్రభుత్వం ఎలా వ్యవహరించాలి? అనే విషయం చర్చించే నిమిత్తం ప్రధాన మంత్రి విన్‌స్టన్ చర్చిల్ రేపు సోమవారం నాడు ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులను కలుసుకుంటారని ఈ వేళ ప్రకటించబడింది.

కీ॥ శే॥ పురాణం భద్రయ్యగారు

కాకినాడ, సెప్టెంబరు 4: పి.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ పనిచేసి రిటైరు అయిన పురాణం భద్రయ్యగారు చాలాకాలంనుంచీ జబ్బుతో బాధపడుతూ గత రాత్రి చనిపోయారు.

ఎమ్మిగనూరు చేనేత సంఘ వార్షికోత్సవం సందర్భంలో తీసిన చాయా చిత్రం. వివేదిక చదువుతున్న వారు మాచాని సోమప్పగారు. వేదికపై ఆసీనులైనవారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శంకరరెడ్డి, నవాకోశ శాఖామంత్రి డి. సంజీవయ్యగారలు.

ఆంధ్రదేశ మండల గ్రంథాలయ సంఘ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశానికి వచ్చిన ప్రతినిధులు. మద్రాసు విద్యాశాఖా మాత్యులు డాక్టరు మల్లవరపు వెంకట కృష్ణారావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, డాక్టరు యస్. ఆర్. రంగనాథన్, ఉన్నవ లక్ష్మీనారాయణ, పాతూరు నాగభూషణం, ఆర్. కె. రామలింగారెడ్డి మొదలగు ప్రముఖులను చిత్రంలో చూడవచ్చును.

కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖామంత్రి టి. టి. కృష్ణమాచారిగారికి, మద్రాసునగర ఆంధ్ర వాణిజ్యమండలి స్వాగతమిచ్చిన సందర్భమున తీసిన ఛాయాచిత్రం.

అగస్టు 30వ తేదీరాత్రి తెనాలిలో 'శ్రీరామాంజనేయ యుద్ధం' నాటకంలో ఆంజనేయపాత్రను అభినయిస్తు, రంగస్థలంమీదనే హఠాత్తుగా చనిపోయిన శ్రీ వేమా వెంకట్రావుగారు.

దక్షిణాఫ్రికాభారతీయసమస్యాపరిష్కారానికి త్రిగ్వేలీ ప్రయత్నం

పరిస్థితులు విషమించిపోయిన తరువాత సమితి కార్యదర్శి ఆందోళన

యునైటెడ్ నేషన్స్, సెప్టెంబర్ 3: పారిస్‌లో సమితి అంగీకరించి, దక్షిణ ఆఫ్రికా తీర్మానాన్ని పురస్కరించుకొని ఆయన తీసుకొన్న చర్య నిమిత్తం తెలుసుకోనేనిమిత్తం భారతప్రతినిధి శ్రీ రాజేశ్వరదయాళ్ నేను సమితి కార్యదర్శిని లీని కలుసుకున్నారు.

... సృష్టి అర్థం సరిఅయినది కాదనీ, ఈ చెక్షన్‌ను సుప్రీంకోర్టుకు ఉదహరించి వాటి అసలు అర్థం వివరించాలనీ, ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు డా॥ జేమ్స్ మొరాకా జొహాన్సుబర్గ్ మాజిస్ట్రేట్ కోర్టులో ఈవేళ విజ్ఞప్తి చేశాడు.

మొరాకా, దాదూ ప్రభృతుల విచారణ

పోరాటానికి నేపాల్ కాంగ్రెస్ సన్నాహాలు

మహాసమితి అయిదురోజుల సమావేశం సమాప్తి

ఖాట్మండూ, సెప్టెంబరు 3: 5 రోజులనుంచీ జరుగుతున్న నేపాల్ కాంగ్రెస్ మహాసమితి సమావేశము నేడు సమాప్తమైంది. అధ్యక్షుడు శ్రీ బి. పి. కొయిరాలా సభనుసమాప్తం చేస్తూ, సభ్యులు ప్రజలలో సన్నిహిత సంబంధాలు కల్పించుకోడానికి 8 అంశాల కార్యక్రమమును సూచించారు. పార్టీ నియమనిబంధనావళిని మార్చి వేయడానికి మాజీ హోంమంత్రి, కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు అయిన ఎస్. పి. ఉపాధ్యాయగారికి సభవారు అధికారం ఇచ్చారు. భూసంస్కరణలనుగూర్చి పరిశీలించడానికి సభవారు నాల్గు ఉపసంఘాలను నియమించారు.

కాంగ్రెస్ పోరాటం ప్రారంభించే అవకాశం

పాట్నా, సెప్టెంబరు 3: సలహా దార్ల పరిపాలన సరిగా జరగకపోతే కాంగ్రెస్‌వారు నేపాలులో తిరిగి పోరాటం ప్రారంభించవచ్చునని, ఈ మాటు కాంగ్రెస్ పోరాటం ప్రారంభిస్తే ప్రభుత్వం పూర్తిగా స్తంభించి పోతుందని మాజీ నేపాలు హోంమంత్రి యిక్కడ నేడు ఒక ప్రకటన చేస్తూ అన్నారు. 'పండిత నెహ్రూతో ఆలోచించడానికి రేపు రాజుగారు ఢిల్లీ వెళ్లుతారని తెలుస్తున్నది. నెహ్రూగారు నేపాలు పరిస్థితులను గమనించి సలహా యిస్తారని ఆశిస్తున్నాను' అని ఉపాధ్యాయగారు అన్నారు.

మాజీప్రధాని హెచ్చరిక

ఖాట్మండూ, సెప్టెంబరు 3: 'కాంగ్రెస్ పార్టీలోని ప్రస్తుతమువారు అధికారం దత్తంచేయడం కాంగ్రెసు కంతటికీ అధికారం దత్తం చేసినట్లు కాదు. ఒక వర్గానికిమాత్రం అధికారం దత్తం చేసినట్లు అవుతుంది' అని మాజీప్రధాని శ్రీ ఎమ్. పి. కొయిరాలా ఒక ప్రకటనలో చెప్పుతున్నారు. 'అధికారం నేపాలు కాంగ్రెస్‌కు సంక్రమించాల్సిందే. కాని పార్టీలో యిప్పుడేర్పడిన వివాదసక్రమంగానూ, ప్రజాస్వామ్య పద్ధతులలోను పరిష్కారమైన తరువాతనే పార్టీకి అధికారం సంక్రమింపజేయాలి. నా పైనను, నా సహచరులపైనను తీసుకొన్న క్రమశిక్షణ చర్యనుగూర్చి విచారించడానికి నేపాలు కాంగ్రెస్ ప్రతినిధుల సభను సమావేశ పరుస్తాము. కొత్తగా అధ్యక్షుని ఎన్నిక కూడా జరగవచ్చు' అని కొయిరాలాగారు అన్నారు.

ఆస్పత్రిపై దాడి

(1-వ పేజీ తరువాయి)

విడిచికదలక. ఆ మూక దౌర్జన్యవైఖరి కొనసాగిస్తూ వచ్చింది. ఆ గుంపులో సంతలోపన్నా 10 వేలమంది ఉంటారని అంచనా. పరిస్థితి మహోద్రిక్తంగా ఉన్నట్లు చెప్పబడుతున్నది.

చనిపోయినవారి శవాలు వారి వారిబంధువులకు ఇచ్చివేస్తామనీ, జనమంతా శ్మశానస్థలానికి వెళ్లిపోవలెనని పోలీసులు చాలా చెప్పిచూచారు. కాని, వారువినలేదు. కట్టుకదలనూ లేదు.

ఆసుపత్రిదగ్గర నే, మధ్యాహ్నంగా వెళ్ళుతూవుండిన ఒక పోలీసు ఇన్‌స్పెక్టరును, ఒకలారీనీ జనం తగలబెట్టేశారు.

... అల్లరిమూకలు గుంపులుగుంపులుగా ... వెళ్లి ... జరుపుమని గట్టిగా ఆదేశించేసరికి, ... మూసివేయవలసి వచ్చింది.

రోడ్డు ట్రాన్సుపోర్టు బస్సులు పూర్తిగా నడవలేదు. రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి.

అల్లరి కేంద్రాలన్నీ, ఆ తర్వాత చూస్తే, శెల్లాచెదరుగా పడియుండిన రాళ్ళ కుప్పలతో నిండి వున్నాయి.

హూగ్లీనదిలోని ఓడలకు ఉప్పెన ప్రమాదం

కలకత్తా, సెప్టెంబరు 3: ... హూగ్లీ నదిలోనికి ప్రచండవేగముగ వచ్చే అవకాశమున్నదని హూగ్లీ యందలి ఓడలకన్నిటికీ హెచ్చరిక చేశారు. మామూలుగా ఈ ఋతువులో ఇట్టి ఉప్పెన భీభత్సం జరుగుతూ వుంటుంది. ఓడలను రక్షించడానికి ముందు జాగ్రత్త చర్యలన్నీ తీసుకొన్నారు.

"నేను ఇన్నిసార్లు మారడానికి కారణమేమి"

డా॥ రాధాకృష్ణన్ స్వీయ సమాధానము

కలకత్తా, సెప్టెంబరు 4: "నేను ఇన్నిసార్లు-ఆచార్య పదవినుండి విశ్వవిద్యాలయోపాధ్యక్ష పదవికి, దానినుండి రాయబార పదవికి, దానినుండి మళ్లీ రిపబ్లిక్ ఉపాధ్యక్ష పదవికి యెందుకు మారాను? అన్న ప్రశ్న వేసి ఆ ప్రశ్నకు నేను డా॥ రాధాకృష్ణన్ గారు సమాధానము ఇచ్చారు "ఈ ఉద్యోగాలు వివిధములైనప్పటికి వీటన్నిటికీ మూలతత్వమూ ఒకటే. తత్వశాస్త్రం బోధించేది విద్యాపట్యమే. మన మత గ్రంథాలలో నిర్వచించబడిన ప్రమాణాలను మనం అందుకోలేక పోయినప్పటికీ వాటికి అనుగుణంగా ప్రవర్తించడానికి ప్రయత్నించాలి" అని డా॥ రాధాకృష్ణన్ గారు కలకత్తా కాంగ్రెస్ వాదుల సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 4.

బంగారు-వెండి వెలమనూ ... 1 గంటకు ...

ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సమావేశం

పారిస్, సెప్టెంబరు 3: ఉత్తర అట్లాంటిక్ ఒప్పందం రాజ్యాల 14 ... 15 వ తేదీవరకు ... సమావేశం ...

భారత-అఫ్ఘనిస్తాన్ విమాన సర్వీసుకు పాకిస్తాన్ ఆటంకం

ఢిల్లీ ప్రభుత్వ ఫిర్యాదుపై అంతర్జాతీయ విమానయాన సంఘ విచారణ

మాంట్రియల్, సెప్టెంబరు 3:— పాకిస్తాన్ ప్రభుత్వం భారతీయ విమానాలను తమ భూభాగంమీదుగా ఆఫ్ఘనిస్తాన్‌కు వెళ్లనివ్వటం లేదని, భారత ప్రభుత్వం తెచ్చిన ఫిర్యాదును గురించి, అంతర్జాతీయ సివిల్ ఏవియేషన్ సంస్థ కౌన్సిలు రేపు గురువారంనాడు మళ్లీ విచారణసాగిస్తుంది.

ఢిల్లీ పెషావర్ల మీదుగ కాబూల్‌కు, ఢిల్లీనుంచి కరాచీ, క్వెట్టా, ఖాందహార్ల మీదుగ కాబూల్‌కు విమాన సర్వీసులు ఏర్పాటు చేయాలని ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వము భారత ప్రభుత్వమూ నిర్ణయించుకున్నాయి. కాని పాకిస్తాన్ ప్రభుత్వం, పశ్చిమ సరిహద్దు వెంట హిమాలయాల నుంచీ, అరేబియా సముద్రతీరం వరకు వున్న ప్రాంతాన్ని యావత్తు నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించి ఈ విమాన సర్వీసు ఏర్పాటుకు ఆటంకం కలిగించింది. అయితే, కరాచీ, ఇరానీ జాహిదాన్‌ల మీదుగా కాబూల్‌కు ఒక చుట్టుదారి చూపించి కావాలంటే ఆ దారివెంట విమానాలు నడుపుకోవచ్చని పాకిస్తాన్ సూచించింది. కానీ ఆ విసంగ చుట్టు తిరిగి వెళ్లే విమానాలను కూడా పాకిస్తాన్ ప్రభుత్వం మధ్య మధ్య అటకాయిస్తోంది. పాకిస్తాన్ ఈచర్యలు అంతర్జాతీయ విమాన యాన ఒడంబడికకు విరుద్ధమైనవిగా తీర్పు చెప్పవలసిందని భారత ప్రభుత్వం తన ఫిర్యాదులో కోరింది.

అంతర్జాతీయ విమానయాన ఒడంబడిక నిబంధనలకు లోబడి, ఇండియా నుంచి నాన్ షెడ్యూల్డ్ విమానాలు పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతి తీసుకోకుండానే ఆదేశంమీదుగా ఆఫ్ఘనిస్తాన్‌కు రాకపోకలు సాగించే అవకాశం కల్పించవలసినదనికూడా భారత ప్రభుత్వం అభ్యర్థించింది.

ఆఫ్ఘనిస్తాన్ ప్రభుత్వం కూడా ఇండియా వాదాన్ని బలపరుస్తు కౌన్సిలుకు ఒక లేఖ పంపింది.

ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు ఈ వివాదను గురించి ముఖాముఖిగా మళ్ళీ రాయబారాలు సాగించుకోవాలనీ, నిర్దిష్ట ప్రాంతాన్ని గురించి లోగడ జరిపిన రాయబారాలను గురించి పూర్తి వివరాలను రిపుకు అందజేయాలనీ, కౌన్సిలు అదివరకు సూచించి వుంది. ఇప్పుడు కౌన్సిలు ఈ పూర్తి వివరాలన్నీ పురస్కరించుకొని ఈ వివాదను గురించి విచారణ ప్రారంభిస్తుంది.

ఆంధ్రక్షుద్బాధితులకు చైనావారి సహాయం

రెడ్‌క్రాస్ సంఘం మూలాన లక్షల రూపాయల ద్రవ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: ఆంధ్ర ప్రజల సహాయ సంఘంవారి విజ్ఞప్తిని పురస్కరించుకొని అఖిలచైనా రెవరె సైవదేశము, చైనా రెడ్‌క్రాస్ సంఘము, అఖిలచైనా స్త్రీల సమాఖ్యలు కలిసి లక్షల రూపాయలు వసూలుచేసి, వాటిని ఆంధ్ర ప్రజల సహాయ సంఘానికి అందచేయవలసిందిగా ఇండియా రెడ్‌క్రాస్ సంఘానికి పంపారట. ఇండియా రెడ్‌క్రాస్ సంఘం ఆ డబ్బును తన శాఖల ద్వారా బట్వాడా చేస్తారనీ, మరోవిధంగా చేయదనీ ఆంధ్ర ప్రజల సహాయ సంఘానికి ఆడబ్బును రియాకు అందచేయవలెనని కోరుతున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవలసిందని ఆం. ప్ర. స. సంఘం చైనా రెడ్‌క్రాస్ సంఘాన్ని ఇండియాలోని చైనా రాయబారిని కోరారు.

కాంగ్రెస్ నిబంధనావళి సవరణలు

ఇండూరు సమావేశంలో చర్చకురాగల అంశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2; ఇండూరులో జరిగే అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశంలో కాంగ్రెసులో వ్యవస్థా విషయకమైన మార్పులు ఎన్నో జరుగుతాయని భావించబడుతున్నది. అవి కాంగ్రెసు నియమావళిని కార్యవర్గంవారు రెండు సంస్కరణలను ప్రతిపాదిస్తున్నారు. ఇవి (1) ఏ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడుగాని, కార్యదర్శిగాని వరుసగా రెండు సంవత్సరాలు ఆపదవుల్లో వుండేందుకు వీలులేదు. (2) కార్యవర్గంలో కేంద్రరాష్ట్ర సభ్యత్వం కోటా 1/3 నుంచి ½ పెంచాలి.

ఇవిగాక, ఇంకొన్ని అంశాలను కూడా నియమావళిలో చేర్చాలని ఆలోచన జరుగుతున్నది.

భారత దేశంలో అస్పృశ్యత

మలన్ విమర్శలకు శ్రీ బి. జి. ఖేర్ సమాధానం

లండన్, సెప్టెంబరు 2: హరిజనులు భారతదేశంలో యింకా వున్నారని డా॥ మలన్ చేసిన ఆరోపణ శుద్ధ నిరాధారమైనదని ఇక్కడి బ్రిటిష్ హైకమిషనరు ఒక ప్రకటనలో చెప్పతున్నారు.

ద. ఆఫ్రికా ప్రధాని ట్రాన్స్‌వాలు నందలి బెథాల్‌లో చేసినట్లు బ్రిటిషు పత్రికలలో ప్రకటితమైన ఆ ఉపన్యాసమును పురస్కరించుకొని బ్రిటిషు హైకమిషనరు తన ప్రకటనలో ఇలా చెప్పతున్నారు. భారతదేశంలో ఇప్పటికీ అస్పృశ్యులనబడే వారు వున్నారనటం నిజంకాదు. భారత రాజ్యాంగ విధానము నందలి 15 వ సూత్రము మతం, జాతి, వర్ణ భేదాలను రద్దు చేసింది. ఇతర కులాలకు వున్న హక్కులన్నీ అస్పృశ్యులనబడే వారికి వున్నవి. ప్రాథమిక హక్కులయందలి 17-వ సూత్రము అస్పృశ్యతను శాశ్వతంగా రద్దుచేసి, అస్పృశ్యతను నేరం చేస్తున్నది. రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడు అస్పృశ్యులనబడే వారిలో ఒకరే.

"క్షామ నివారణకు శ్రద్ధ వహించకపోతే సత్యాగ్రహం తప్పదు"

మదనపల్లి తా॥ కాంగ్రెసు కార్యకర్తల హెచ్చరిక

మదనపల్లి, సెప్టెంబరు 2: ఈ తాలూకా కాంగ్రెసు కార్యకర్తలు నిన్న సాయంత్రం టి. వెంకట సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన సమావేశమై, తాలూకాలోని క్షామపరిస్థితులను గురించి దీర్ఘంగా చర్చించిన పిమ్మట, పరిస్థితులు తీవ్రరూపం దాల్చకముందే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని తగు చర్య తీసుకోవాలని, లేనిచో సత్యాగ్రహము చేయవలసి వస్తుందని హెచ్చరిస్తూ తీర్మానం చేశారు.

తాలూకాలోని పరిస్థితులను రాష్ట్ర ముఖ్యమంత్రికిని, జిల్లా కాంగ్రెసు సంఘానికి, ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి తెలియజేయుటకు నిర్ణయించారు.

క్షామపరిస్థితిపై జరిగిన చర్చలో, శ్రీయుతులు టి. యన్. వెంకటసుబ్బారెడ్డి, ఎం. ఎల్. ఎ, టి. యార్. విశ్వనాధరెడ్డి యం. పి, టి. గోపాలకృష్ణ గుప్త, వి. వి. వేదాంతాచారి, వి. దాసు, యం. వి. పాపన్నగుప్త, మూర్తి రాధాకృష్ణయ్య, సుబ్బన్న, డి. మునిస్వామి, ప్రభృతులు పాల్గొన్నారు.

"మహాత్ముడు చూపిన మార్గం అనుసరించండి"

కార్మికులకు కేంద్రమంత్రి గిరిగారి ఉద్బోధ

మదరాసు, సెప్టెంబరు 4: కార్మికుల నియంతృత్వ సిద్ధాంతము నిజమైన ప్రజాస్వామ్య సిద్ధాంతాలమీద ఆధారపడి మహాత్మా గాంధీ పద్ధతిలో తగాదాలను పరిష్కరించుకోవటానికి ప్రయత్నించాలని కార్మికశాఖామంత్రి శ్రీ వి. వి. గిరిగారు నిన్న సాయంత్రం సెంట్ మేరీస్ హాలులో జరిగిన ట్రాంవే కార్మికుల మహాసభలో ఉపన్యాసమిచ్చారు.

ఆసియాలో భారత దేశస్థానం

విద్యార్థులసభలో వివిధపార్టీల దృక్పధాల వివరణ

మదరాసు, సెప్టెంబరు 3: ఇటీవల నగరంలో ఏర్పాటైన మదరాసు విద్యార్థి యూనియన్ వారు ఇవాళ వై. ఎం. సి. ఎ. లో "ఆసియాలో భారతదేశం స్థానం" అనే విషయమై చర్చను ఏర్పాటుచేశారు. ఈ చర్చలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, సోషలిస్టు ప్రజా పార్టీ ప్రతినిధులు పాల్గొని వారి వారి దృక్పథాలను వెల్లడించారు.

శ్రీ పి. కె. అప్పాసామయ్య ఉపన్యాస కులను స్వాగతమిస్తూ, ఇది విద్యార్థిసమస్యల పరిష్కారం కోసం గాను ఏ రాజకీయకక్షల ప్రాబల్యం లేని సంఘమనీ, మదరాసు విద్యార్థి యూనియన్ లక్ష్యాలను గురించీ చెప్పారు.

సభకు "స్వతంత్ర" పత్రికా సంపాదకులు శ్రీ ఖాసా సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు.

విజయనగరం రాజాగారు శ్రీ పి. వి. రాజాగారు మాట్లాడుతూ ఏ ఒక కూటానికి కట్టుబడకుండా విదేశ విధానములో తటస్థవిధానం అవలంబించుట మంచిదనీ, ఎటువంటి షరతులలో విదేశ పెట్టుబడిని స్వీకరించరాదనీ, కీలకపరిశ్రమలను జాతీయం చేసి ఉత్పత్తి గురించేగాక పంపిణీకూడా విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించాలన్నారు.

...ఉంది. ఆసియాలో ఇండియా స్థానము ఏ ఒకవ్యక్తి, ఏ ఒక పార్టీమీద ఆధారపడలేదు. అది కేవలం ఇండియా శక్తిమీదనే ఆధారపడి వుంటుందని అన్నారు.

శ్రీ కెన్నెటి విశ్వనాథం:—"ఇండియాను ప్రపంచంలో చాల ప్రాముఖ్యత వుంది. అందరు మనమీద ఆశలు పెట్టుకున్నారు. ఆసియాలో నాయకత్వం వహించవలసిన పని చాలావుంది. ముందు మన స్థాయి గురించి ఆలోచించుకోవాలి. మన విదేశవ్యవహారాల్లో కొన్నిటిలో మాత్రమే తటస్థ విధానాన్ని అంగీకరిస్తున్నాము. విదేశ వ్యవహారాల్లో కొన్నింటిలో తటస్థత లేదు. అనేక రాజకీయ సిద్ధాంతాలకీ ఈ విషయంలో కట్టుబడలేదు. ముందు మనం బలం సంపాదించుకుంటేగాని మన సామర్థ్యానికి విలువనివ్వరు. శాంతి అభిలాష. అది రామమూర్తి అన్నారు. అందుకలిగితేగాని శాంతి ఏర్పడదు. అమెరికా మనతో సంబంధం కోరుతుంది. రష్యాకూడా వుంది. ఇంగ్లండుని మనం తిరస్కరించలేదు. అవసరమైతే రక్తబంధం వున్నట్టు వుంది. మన స్వశక్తిమీదనే గాక ఇతరుల సహాయమీద ఆధారపడటం మంచిది. ఒకొక్కప్పుడు అవసరసమయంలో దూరంగ వున్న స్నేహితుడు ఎంత సహృదయుడు వున్నా అక్కరకు రాలేక పోవచ్చును. ప్రత్యేకంగ పాల్గొనకుండా మరొక దేశప్రజలపై వ్యామోహం కల్పించే సాధనాలు నేను ప్రచారంలో వున్నాయి. మన ప్రాణశక్తులు విదేశాలకు ఇచ్చిన సౌకర్యాలే నేను మన సౌహార్దం ఇస్తున్నాను. దానికి దీనికి ఏమీ తేడా లేదని అన్నారు.

రేడియో

శనివారం, సెప్టెంబరు 6 వ తేది

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-మద్రాసు (ఏ) వలె. 8 ఇంగ్లీషు వార్తలు.

మ॥ 1 మద్రాసు (బి) వలె, 1-మద్రాసు (ఏ) వలె 1-40 హిందీ వార్తలు 1-50 తెలుగున తెలుగు వార్తలు 4 వరకు.

సా॥ సుశీల సింకటలు కా... పార్థుడు (గాత్రం) 6-50 ఆ కాశీశ్వరరావు వయొలిన్ 6-10 ... ప్రకటనలు వాతావరణం, 6-... 6-30 గ్రామస్థుల కార్యక్రమం 7 తెలుగున వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం అనువదించు (రూపకం) 7-... కల్పన 8 సుశీల వెంకటాచార్య... 8-30 ఎమ్. కామేశ్వరరావు వయొలిన్ 9 ఇంగ్లీషున వార్తలు 9-15. మద్రాసు వలె.

మద్రాసు (ఏ)

ఉ॥ 7 న్యాసరం 7-15 తమిళవార్తలు 7-30 తంజావూర్ ... గోపాలకృష్ణయ్యర్ (గాత్రం) 8 అ... వరకు.

మ॥ మహిళాసమాజం 1-30 గీతజరి (6) 1-40 హిందీలో వా॥ 1 గాన మంజరి (6) 2 తమిళమున - 2-10 మద్రాసు (బి) వలె 2-15 ...

మద్రాసు (బి)

తూర్పుగోదావరి జిల్లా బోర్డు

మూడు హైస్కూల్లకు భవనాల నిర్మాణం పూర్తి

సంఘ సేవాపాఠశాల విద్యార్థిసంఘ ప్రారంభోత్సవం

కృష్ణపురంలో పోలీసు కాల్పులు

ఒకనిమరణం, 17గురికిగాయాలు

కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమస్య

ఆచార్య వినోబా అభిప్రాయం

మద్రాసు వార్తలు

"పెదపంట వరిపిత్త నాలు నష్టపు చేయాలి"

వినుకొండతాలూకా సహకార సంఘ ప్రతినిధుల తీర్మానాలు

ఆచార్య హిందీ ప్రేమమందిర

నిరుద్యోగ సమస్యను యిందు పరిష్కరించాలి

టి. టి. కృష్ణమాచారిగారి హెచ్చరిక

కావలెను

దోమ తెరలు

దక్షిణ రైల్వే

అనంతపురంజిల్లాలో క్షామ పరిస్థితులు

కొత్తరూట్ల పనులు ప్రారంభించాలని జిల్లాబోర్డు విజ్ఞప్తి

అనంతపురం, సెప్టెంబరు 2: అనావృష్టి కారణంగా జిల్లాలో ... ఏర్పడిన వ్యవసాయ కూలీలు పనిపాటలు లేక ... [illegible]

ప్రజలకు పని కల్పించేందుకుగాను ... జిల్లాబోర్డు అధ్యక్షులు ... [illegible]

కలవుదినాల్లో గ్రామస్థులకు విద్యనేర్పండి

విద్యార్థులకు మంత్రి మాధవ్య జేలు నాయకరు సలహా

తిరుపతి, సెప్టెంబరు 2: మదరాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రి ... శ్రీ వెంకటేశ్వర కళాశాల విద్యార్థి యూనియన్ ప్రారంభసమావేశమును ... విద్యార్థులు ... గ్రామాలకు వెళ్ళి ప్రజలకు విద్య నేర్పవలసినదని సలహా యిచ్చారు. ... [illegible]

రాష్ట్ర వార్తలు

నిడమ్రోలు

[illegible]

నూజివీడు

[illegible]

దుగ్గిరాల

[illegible]

కొవ్వూరు

[illegible]

గుంటకల్లు

[illegible]

శ్రీకాకుళం

[illegible]

తుని

[illegible]

తాడికొండ

[illegible]

జగ్గంపేట

[illegible]

కొవ్వూరు

[illegible]

జంగారెడ్డిగూడెం

[illegible]

రాజమండ్రి

[illegible]

విజయనగరం

[illegible]

పాపవినాశనం నీటి సరఫరా స్కీము

శానిటరీ ఇంజనీరు పరిశీలన

తిరుపతి, సెప్టెంబరు 1: ... [illegible]

హిందూపురంలో ... తెలుగు సమాజం

[illegible]

క్షామ ప్రాంతాల్లో సైనికుల సేవ

మదరాసు మేయరు ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 1: ... [illegible]

తూ. గో. జిల్లాలో క్షామ పరిస్థితులు

రాజమండ్రి, ఆగష్టు 30: ... [illegible]

గుంటూరు మున్సిపల్ ఎన్నికలు

కాంగ్రెసు పోటీచేయడంలేదు

(స్వంత విలేఖరి)

గుంటూరు, ఆగష్టు 30: గుంటూరు పురపాలక సంఘపు ఎన్నికలలో కాంగ్రెసు పోటీచేయబోవడంలేదని ... శ్రీ ... గుంటూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు ... [illegible]

పార్టీ విధానం ... [illegible]

... చాలముంది పాల్గొనలేదని చెప్పాలి. కాంగ్రెసువారు యీ సమావేశంలో పాల్గొనలేదు. కె. యం. పి. పార్టీ ప్రతినిధిగా హాజరయి పురపాలక సంఘపు ఎన్నికలలో తమపార్టీ వైఖరిని వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి అప్పారావుగారు అధ్యక్షత వహించారు. సమావేశ కర్త ... తిరుపతయ్యగారు సమావేశ అవసరాన్ని ఉద్దేశాన్ని వివరించి, వారు తయారు చేసిన ముసాయిదా ప్రణాళికలోని ముఖ్యాంశాలను వివరించి మిగతా సభ్యుల తీరు ... సంపూర్ణమైన ప్రణాళికను రూపొందించుటకు సహాయపడి పురపాలకసంఘమునకు ఆదర్శప్రాయమయిన ప్రతినిధుల నెన్నుకొని ఆదర్శవంతమైన పురపాలకసంఘంగా గుంటూరు పురపాలక సంఘమును తయారుచేయుమని విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రణాళికలో ఎలెక్ట్రిసిటీ, బస్సుసర్వీసులను పురపాలక సంఘం వారే స్వయంగా నడుపుట, పురపాలక సంఘమువారే కొట్లు కట్టించి అద్దెకిచ్చుట, పట్టణమునకు నలువైపుల విశాలమైన ఖాళీస్థలములను కొని బీదలకు యిండ్లుకట్టించుట, ... ఒక కనీస ఆదాయమును నిర్ణయించి ఆదాయము ... పట్టణము ప్రతి మారుమూలనూ గొట్టపుబావులు త్రవ్వించుట, మంచినీటిని సక్రమముగా అందరికీ అందుబాటులోకి తెచ్చుట, మంచిరోడ్లు, డ్రెయినేజి వసతులు మొదలయినవి ముఖ్యాంశములు.

తిరిగి సంప్రదింపులకొరకు, కమిటీని నిర్మించకుండానే సభ ముగిసింది.

విజయవాడ

27 స్థానాలకు కమ్యూనిస్టుల పోటీ

విజయవాడ, సెప్టెంబరు 3: పట్టణ కమ్యూనిస్టు పార్టీవారు, పురపాలక సంఘంలో 36 స్థానాలలోనూ, 27 స్థానాలకు పోటీచేయ నిశ్చయించారు. 1, 2, 3, 4, 5, 6, 7, 15, 17, 19, 20, 26, 27, 29, 30, 24 (స్త్రీలవార్డు) వార్డులకు నిలబెట్టదలచిన అభ్యర్థుల పేర్లు ప్రకటించారు.

8, 13, 14, 16, 21, 22, 23, 24, 25 వార్డుల అభ్యర్థుల పేర్లు ... నిర్ణయిస్తారట.

5 వార్డు ... [illegible] (స్వ) గారిని బలపరుస్తారు.

కాంగ్రెసును ... [illegible]

తెనాలి

పొరుగుపురపాలకసంఘ పోటీ

[illegible]

విశాఖ జిల్లాలో 4 తాలూకాల పేర్ల మార్పు

కలెక్టరు సూచనపై జిల్లాబోర్డు తీర్మానం

విజయనగరం, ఆగష్టు 29: విశాఖ జిల్లాబోర్డు సాధారణ సమావేశం జి. బి. అప్పారావుగారి అధ్యక్షతన బోర్డు కార్యాలయంలో నిన్న జరిగింది. ... [illegible]

... చీపురుపల్లి తాలూకా అనీ, గోలుగొండ తాలూకాకి ... నర్సీపట్నం తాలూకా అనీ, ... బొబ్బిలి తాలూకా అనీ మార్పు చేయదలచారు. సెప్టెంబరు 9వ తారీఖున మద్రాసు స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ ఎస్. శంకర రెడ్డిగారు విశాఖపట్నం వచ్చిన సందర్భంలో జోర్డు తరఫున వార్షిక సన్మానపత్రం సమర్పించడానికి తీర్మానించారు. (స్వ. వి.)

సోషలిస్టు పార్టీ

అభ్యుదయ పార్టీలన్నీ యిందులో చేరాలని విజ్ఞప్తి

"ప్రజా శ్రేయస్సునుకోరే అభ్యుదయపార్టీలవారు, సోషలిస్టు ప్రజాపార్టీలో చేరిపోవడం చాలా సముచితంగా ఉంటుంది" అని మద్రాసు ఎం. ఎల్. ఏ. ప్రగడ కోటయ్యగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

సోషలిస్టు ప్రజాపార్టీల కలయికపై కమ్యూనిస్టుల నిరసన ప్రకటనలను ప్రస్తావిస్తూ "ప్రజాస్వామ్య శక్తులు కలిసి ... నియంతృత్వాన్ని అరాధించే అభివృద్ధి నిరోధకులకు కంటకప్రాయంగా ఉండటం సహజం" అని కోటయ్యగారు వ్యాఖ్యానించారు.

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పాకిస్థాన్‌నుంచి వచ్చిన శరణార్థుల గలభా

రాజమండ్రి, సెప్టెంబరు 2: పాకిస్థాన్ నుంచి శరణార్థులుగావచ్చి, యిక్కడ వ్యాపారం చేసుకొంటున్న యిద్దరు వ్యక్తులు గత ఆదివారంనాడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చిన్న గలభా చేశారు.

తమవద్ద లైసెన్సు ఫీజు ఎక్కువ వసూలు చేశారని, మరలా యిప్పించాలని యీ యిద్దరు మున్సిపల్ చైర్మనుకు దరఖాస్తు పెట్టుకొన్నారు. నాటి కౌన్సిల్ సమావేశంలో, తమ పిటీషన సంగతే ముందు విచారించాలని పట్టుబట్టారు. చైర్మన్ ఎంతచెప్పినా వినలేదు. ఈ యిద్దరు, కౌన్సిల్ హాలులోకి వస్తూండగా ప్యూనుపట్టి ఆటకాయించిన కాపలా వాళ్ళిద్దరిని కొట్టారట. పోలీసులను పిలిపించి, యీ యిద్దరిని పోలీసుస్టేషనుకు పంపారు. (పి. టి. ఐ.)

వివేకానంద కళాశాల ఆంధ్ర సారస్వత సంఘం

మద్రాసు, సెప్టెంబరు 2: ... [illegible]

మోటారు విభాగాల ధరల పెరుగుదల

కేంద్ర వాణిజ్యమంత్రి హెచ్చరిక

మదరాసు, సెప్టెంబరు 2: మోటారు విభాగముల ధరలను తగ్గించని ఎడల ధరలకంట్రోలును అమలు జరుపవలసి వస్తుందని భారత వాణిజ్యమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మోటారు వ్యాపారులను హెచ్చరించారు.

హిందూస్థాన్ వాణిజ్యమండలివారి విజ్ఞప్తికి జవాబిస్తూ తాము వాణిజ్యమంత్రిగా వున్నంతకాలము యూరోపియన్ వ్యాపారసంస్థల పెత్తనం పైచేయి కాకుండా చూసెదమని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

... వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ ... మంత్రిగారికి స్వాగతమిచ్చి మానపత్రం సమర్పించారు.

శ్రీ కృష్ణమాచారి జవాబిస్తూ హిందూస్థాన వాణిజ్యమండలి లాంటి సంస్థలు ... [illegible]

... వాణిజ్యమైన పంచదారను ... ఎక్కువ దిగుమతి ... కొలమాన స్థితులనుబట్టి మారుతూ వుంటుంది. తగ్గించుటలో లేక పెంచే దిద్దుచేయుట గురించి ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇస్తున్నాను.

పరిశ్రమలలో విదేశీ పెట్టుబడి గురించి ... విదేశీ పారిశ్రామిక సంస్థలను అదుపులో వుంచే అధికారం మన చేతుల్లోవుంది. స్థానికంగా పెట్టుబడి లభించని విదేశీ పెట్టుబడికి ఆశించవలసిన అవసరం లేదు. ... అసమ్మతి ప్రకటిస్తూ వుంటారు. విదేశీ పెట్టుబడి అంటే నాకు భయంగాని ఆందోళనగాని లేదు. ... కొన్ని షరతులతో విదేశీ పెట్టుబడిని అనుమతిస్తున్నాము. షరతులను పాటించినంతకాలం ఏమీచిక్కు లేదు. ... కంట్రోలు వుంటుంది. నేను వాణిజ్యమంత్రిగ వున్నంతకాలం యూరోపియన పెట్టుబడిదార్లది పైచేయి కాకుండా చూస్తాను అని అన్నారు.

నేను కంట్రోళ్ళను రద్దుచేయాలనే వాడినిగాను. ఇనుము, ఉక్కు లాంటి వానిమీద కంట్రోలు వుండక తప్పదు. ప్రమాదంలేకుండా ఎంతవరకు కంట్రోళ్ళను తీసివేయుటకు వీలుంటే అంతవరకు తీసివేస్తాము అని అన్నారు.

శ్రీ సి. యం. కొఠారి వందనము లర్పిస్తూ ఎగుమతి విధానమును వెంటవెంటనే మార్చకూడదని లైసెన్సు నీరియడు కనీసం 6 నెలలయినా వుండాలని సూచించారు.

కేసరి హైస్కూలు

మద్రాసు, సెప్టెంబరు 3: మైలాపూరు కేసరి హైస్కూలు సారస్వతి సంఘాలను టి. పి. మీనాక్షిసుందరం పిళ్లెగారు ఇవాళ ప్రారంభిస్తూ మాతృభాషలోనే విద్యార్థులు అధికంగా తమ చర్చలను, కార్యక్రమాన్ని జరుపుకోవాలన్నారు. గాంధీజీ ఆదర్శాలను అనుసరించాలన్నారు. హెడ్మాస్టరు కె. వంకట్రామరాజుగారు స్వాగతమిచ్చారు. చి॥ ప్రకాశరావుగారు అభివందనాలు తెలియ చేశారు.

1951-52 లో కృష్ణా జిల్లా బోర్డు పరిపాలన

63 లక్షల ఆదాయం 67 లక్షల ఖర్చు

బందరు, సెప్టెంబరు 1: కృష్ణాజిల్లా బోర్డువారు ఆగస్టు 27-వ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై 1951-52 పరిపాలనా నివేదికను ఆమోదించారు. అన్ని పద్దుల క్రింద ఈ ఏడాది ఆదాయం రూ. 63,55,286/- ఖర్చు రూ. 67,71,239/- ఖర్చయిన అదనపు మొత్తాన్ని ప్రారంభ నిల్వల నుంచి తీసుకున్నారు.

ఖర్చు వివరం: రోడ్ల మరమ్మతులు ముఖ్యమైన వాటికి రూ. 4,25,352/- రోడ్లకు రూ. 10,87,142/- ఇందుకు మిరంజూరుకై లభించిన మొత్తం గ్రాంటు 6 లక్షలు. ఉదుటూరువద్ద బందరు కాలువపై వంతెనకు 2 లక్షలు ఖర్చయింది. ప్రారంభ విద్యకు రూ. 1,37,736/- ఖర్చు అయింది. ఇందులో 66 వంతులు బోర్డు మిగతాది ప్రభుత్వం భరించారు.

...

రం, వాసిరెడ్డి హనుమంతయ్య బోర్డు హైస్కూలు అనీ, పెనుగంచిప్రోలు హైస్కూలుకు కాకాని వెంకటరత్నం బోర్డు హైస్కూలు అనీ పేర్లు పెట్టడానికి నిశ్చయించారు. ఎలమర్రు పెదపారుపూడి రోడ్డును గుడివాడ కాలువపై వంతెనకు టెండర్లు స్వీకరించారు. బియ్యపు మిల్లుల ప్లానుల నకళ్ళు ఇవ్వటానికి ఫీజు రూ. 10/- లు నిర్ణయించారు. (స్వ. వి.)

కాయకష్టం చేసేవారికి 16 ఔ॥ రేషన్

నర్సాపురం తాలూకా రైతు సంఘం అభ్యర్థన

పాలకొల్లు, ఆగస్టు 30: కాయకష్టం చేసేవారందరికీ, యిప్పుడిస్తున్న 8 ఔన్సుల రేషన్ 16 ఔన్సులకు పెంచాలని, భూమివున్న వారికి రేషన్ యివ్వరాదని ఆపు చేయుటవలను, పంటలు పాడైన పొలాన్య రైతాంగం తిండిగింజలు లేక బాధపడుతున్నారుగాన, గ్రామాలలో ఆహార కమిటీలు యేర్పాటు చేసి, ఆ కమిటీల సూచనల ప్రకారం రేషన్ యివ్వాలని, మొన్న నర్సరాజు ఎం. ఎల్. ఎ. (జిల్లా సంఘాధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగిన నర్సాపురం తాలూకా రైతుసంఘ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు.

సమావేశానికి 80 మంది సభ్యులు హాజరైనారు. తాలూకా రైతుసంఘ కార్యదర్శి చిలుకూరి సుబ్బారావు గారు, మద్రాసు ప్రభుత్వం విధింప...

...

స్థానిక కోర్టు సబ్ జైలు, తాలూకా ఆఫీసు తనిఖీ చేశారు. న్యాయవాదసంఘ విజ్ఞాపికకు సమాధానమిస్తూ, ఈవిభజన తృప్తికరంగా పనిచేస్తున్నదనే అన్ని చోట్లా న్యాయవాద సంఘాలు తెలిపినవని రాజగోపాలన్ అన్నారు. సివిల్, క్రిమినల్ వ్యవహారాలను విడదీయడము, సబ్ మేజస్ట్రేట్లు సంఖ్య పెంచడము, సబ్ మేజస్ట్రేటు కోర్టులలో ప్రాసెస్ సర్వర్లను నియమించడము ప్రభుత్వ విధానానికి సంబంధించినదన్నారు. హిందూపురంలో సబ్ డివిజనల్ మేజస్ట్రేటు కోర్టు పెట్టడానికి అంత అనుకూల్యం లేదన్నారు.

రాజగోపాలన్ ప్రభృతులు ఇక్కడినుంచి లేపాక్షి వెళ్ళారు. (స్వ. వి.)

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన

పరిశీలన సంఘం రాక

తిరుపతిలో దొంగతనం

తిరుపతి, సెప్టెంబరు 1: తిరుపతిలో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు అధ్యక్షుడు స్థానిక న్యాయవాది అయిన వి. రాఘవయ్యగారి యింట్లో ఆదివారం రాత్రి దొంగలుపడి 8 వేల రూ. ల విలువగల వెండి, బంగారు నగలు, బట్టలు వగైరా దోచుకోనిపోయాడట.

సామాన్లగది కిటికీ చువ్వలు ఊడదీసి దొంగ లోన ప్రవేశించినాడట. బ్యాంకుతాళం చెవులు సుత్తి కూడా పోయిందట.

పోలీసులకు ఫిర్యాదు చేయబడింది. సర్కిల్ ఇన్‌స్పెక్టరు సీతారామయ్యగారు దర్యాప్తు చేస్తున్నారు స్వ. వి.

నక్కదిన్నె గ్రామంలో భూదానం

ప్రొద్దుటూరు, ఆగస్టు 29: ఈ తాలూకా కామనూరు ముజరా నక్కదిన్నె గ్రామంలో యీ దిగువ రైతులు, భూములులేని పేదలకు పంచిపెట్టే నిమిత్తం, గ్రామాభ్యుదయ ఆఫీసరు ఆర్. జి. నారాయణ రాజుగారికి మొన్న 27 వ తేదిన తలా కొంత భూదానం చేశారు.

దాతలు: జి. వెంకటరామిరెడ్డి గారు, 3 ఎ. వి. పెద్దసుబ్బన్న గారు, 1 ఎ. 50 సెంట్లు వి. వెంకటసుబ్బారెడ్డిగారు, 1 ఎ. వై. సుబ్బారెడ్డిగారు 1 ఎ. (స్వ. వి.)

పెక్కలి కాంగ్రెసు అడ్‌హాక్ కమిటీ

శ్రీకాకుళం, సెప్టెంబరు 2: శ్రీకాకుళంజిల్లా కాంగ్రెసువారిచే టెక్కలి పట్టణ కాంగ్రెసు అడ్‌హాకు కమిటీ అధ్యక్షులుగా నియోగింపబడిన శ్రీ శివం సుబ్బారావుగారు మొన్న 28 తేదీన యీ దిగువవారితో కార్యవర్గాన్ని యేర్పాటు చేశారు.

ఉపాధ్యక్షుడు: గజరావు నీలకంఠం పట్నాయక్, కార్యదర్శి సంజీవరావు సహాయ కార్యదర్శులు: టంకాల సూర్యనారాయణమూర్తి.

సభ్యులు: మాడుగుల ధనంజయం, జగన్నాథపాత్రో, మొగిలిపురి అప్పారవుచౌదరి, కోట్ని లచ్చన్న, జక్కంపూడి చినవెంకటరంగారావు, పల్లికొల మహాసంరెడ్డి, ... మూర్తినాయకులు, బాహుబలేంద్రుని విశ్వనాగరాయసమంతో, అకులచిరంజీవులు, మండల కృష్ణమూర్తిగారలు.

కార్యవర్గంవారు 28 తేదీ ఉదయం సమావేశమై, టెక్కలిలో హరిజన హాస్టలును ఏర్పాటు చేయుటకు ప్రారంభంలో కనీసం 500/- లైనా యిప్పించాలని జిల్లాబోర్డువారిని కోరుతూ తీర్మానించారు. గిరిపేరిట యిక్కడ హరిజన హాస్టలు యేర్పాటు చేయుటకు ప్రయత్నము జరుగుతోంది.

సిగడాం-పొందూరులమధ్య రైల్వేఖానా విస్తృతిఆవశ్యకత

శ్రీకాకుళం, సెప్టెంబరు 1: ...

పొన్నూరు సంస్కృతకళాశాల విద్యార్థుల సమ్మె ముగింపు

...

నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం

చీరాల బహిరంగ సభలో తీర్మానం

చీరాల, ఆగస్టు 31: నిర్వివాద ప్రాంతాలతో వెంటనే ఆంధ్రరాష్ట్రం నిర్మించాలని, నందికొండ, సిద్ధేశ్వరం ప్రాజెక్టులను, నీలైవంత త్వరలో నిర్మించాలని గత మంగళవారం పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు.

స్థానిక ఐ. ఎల్. టి. డి. ఫ్యాక్టరీలో పనినుండి తొలగింపబడిన 13 గురు పనివాళ్లను కంపెనీవారు తిరిగి చేర్చుకోనేట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ కార్మికశాఖా మంత్రికి విజ్ఞప్తి చేస్తూ మరో తీర్మానం చేశారు. (పి. టి. ఐ.)

శ్రీకాకుళంజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

శ్రీకాకుళం, సెప్టెంబరు 1: నిర్వివాద ప్రాంతాలతో ఆంధ్రరాష్ట్రం ...

నెక్రోపెరియల్ ముందు ప్రాయోపవేశం

...

ఈవారం రాత్రి భీమవరం వెడుతున్నారు.

చలపతిగారు నగరంలో నిరశన వ్రతం సత్యాగ్రహం కొనసాగటానికి ఒక సత్యాగ్రహసంఘాన్ని ఏర్పరచారు. పత్రికా ప్రతినిధులతో వారు ఇల్లాఅన్నారు: "రాజఘాట్ లో స్వామిజీ ఆమరణ ప్రాయోపవేశం" చేస్తారని కొన్ని పత్రికలు చేసిన వార్త సరికాదు. అక్టోబరు రెండో తేదీ తర్వాత మేము ఢిల్లీలో రెండోరంగం ప్రారంభింప దలిచాము. ఈ లోపల ఏమన్నా జరిగితే ఆ అవసరమే ఉండదు. మా ఉద్యమం విస్తృతంగా లేదని, నిష్ఫలమని కొందరు అనవచ్చును. ఏ ఉద్యమమూ మొదట వేళాకోళం చెయ్యబడినదే. తర్వాత అదిగమనించబడి, నెగ్గుతుంది."

విద్యార్థుల అభివృద్ధికి వివిధభాషలు ఆటంకం

కర్నూలు బి. టి. కాలేజి ప్రిన్సిపాలు అభిప్రాయం

కర్నూలు, సెప్టెంబరు 1: మన దేశంలో విద్యార్థులు వివిధభాషలు అభ్యసించవలసి వుండటం వారి అభివృద్ధికి ఆటంకంగా వుంటోందని స్థానిక బి. టి. కాలేజి ప్రిన్సిపాలు డాక్టర్ కె. బి. రావుగారు ఈ జిల్లా ఉపాధ్యాయ సంఘ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించిన సందర్భంలో అన్నారు.

ఈ సమావేశం మొన్న జరిగింది. జి. ఉ. సం. అధ్యక్షుడు కె. ఎస్. వసంతిగారు ప్రతినిధులకు స్వాగతమిస్తూ, ...

బళ్ళారి ఆంధ్రప్రాంతం

కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

...

గ్రామాలలో చౌకడిపోలు

ప్రభుత్వానికి విజయవాడ తాలూకా రైతుసంఘం విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 1: విజయవాడ తాలూకా రైతుసంఘ సమావేశము నిన్న సాయంత్రం శ్రీ సూర్యదేవర గోపాలరావుగారి అధ్యక్షతన జరిగి ప్రతి గ్రామంలోను చౌకడిపోలు ఏర్పాటు చేసి పేద ప్రజానీకానికి బియ్యం సప్లయి చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

జిల్లాబోర్డు, పంచాయితీ బోర్డుల క్రిందనున్న రోడ్డుపనులను నిరుద్యోగులైన పేద ప్రజానీకానికి పనికల్పించే నిమిత్తం వెంటనే ప్రారంభించాలని కూడా తీర్మానించారు.

అధికమౌతున్న బస్సు ప్రయాణీకుల పై సర్ చార్జీలను విరమించవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. భూమిశిస్తు సర్ చార్జీని రూ. 150/- లకు ...

చౌకడిపోలకోసం ఆకలియాత్రలు

గుంటూరు

గుంటూరుతాలూకా పట్టణ కమ్యూనిస్టుకమిటీల ఆధ్వర్యాన ఆగస్టు 30 తేదీ సాయంకాలం వందలాది కార్మికులు పేదజనం, జిల్లాకలెక్టరువద్దకు ఆకలియాత్రి చేశారు. వీరందరి తరపున అప్పారావు, తిరుపతయ్య, దర్శి లక్ష్మయ్యగారలు, జిల్లాకలెక్టరును కలుసుకొని, ఒక్కొక్క 63 80 రూ. లు మంజూరు చేయించి, వృత్తి కల్పించాలనీ, చౌకడిపోలను సక్రమంగా నిర్వహించాలని, కుంటీ గోధుమ తీసుకొంటే నేగాని బియ్యం యివ్వమనే పద్ధతి మాన్పించాలనిజొన్నలు లేని చోట్లచౌకడిపోలద్వారా జొన్నలు యిప్పించాలని కోరారు. ఈ కోర్కెలన్నీ ప్రభుత్వమునకు తెలిపి సాధ్యమైనంతవరకూ సహాయపడెదమని హామీయిచ్చారు.

నిడదవోలు

ఈ ఫిర్కాలోని షుమారు వెయ్యిమంది వ్యవసాయకూలీలు, సెట్టిపేట మకాంలో ఉన్న జిల్లాకలెక్టరుగారి వద్దకు ఊరేగింపుగావెళ్లి, చౌకడిపోలలోనుంచిమంచిబియ్యం యిప్పించాలని, రేషన్ ప్రమాణం పెంచాలనికోరారు. వర్షాలు లేనందున,కూలిపనులుదొరకక చాలా యిబ్బంది పడుతున్నామని, రోడ్డుపైనా పని కల్పించాలని మనవి చేశారు. యీ విషయములన్నీ ప్రభుత్వానికి తెలిపి చేతనైనసహాయం చేస్తామని కలెక్టరుగారు చెప్పారు.

గన్నవరంలో బస్సు ప్రమాదం

ఒక యువకుని పాదం చితికి తీసి వేయవలసి వచ్చుట

అయినాపురం, సెప్టెంబరు 1: గన్నవరం బస్సుస్టాండులో ఒక బస్సుకాలు మురిధూమణం (20) అనే వాని కుడిపాదంమీదుగా పోయినందున పాదం చితికిపోయింది. డ్రయివరు అతనిని వెంటనే ఇక్కడి ఆస్పత్రికి తీసుకువచ్చాను. ఆస్పత్రిలో ఆ పాదం తీసివేశారు. ...

ఉత్తర ఆర్కాటుజిల్లాకు రు 54 వేల సహాయం

...

భారత సేవాసమాజం

సభ్యులుగా విజయవాడ ప్రముఖుల ప్రవేశం

విజయవాడ, సెప్టెంబరు 2: భారత సేవాసమాజం (ఆంధ్రశాఖ) కన్వీనరు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు యిక్కడికివచ్చి పలువురు ప్రముఖులను సమాజం సభ్యులుగా చేర్పించారు. విజయవాడలో చేరినవారిలో శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, (విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు) గాడిచర్ల హరిసర్వోత్తమరావు (ఆంధ్రసుహాసభ అధ్యక్షులు) పాతూరు నాగభూషణం (ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ కార్యదర్శి) గోపరాజు రామచంద్రరావు, ఆర్. కె. రామలింగారెడ్డి (ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ సంయుక్త కార్యదర్శి) వాగిశేని వెంకయ్య, మల్లాది ఫణిభూషణరావు (ఆంధ్రదేశ పత్రికా రచయితల సంఘ కార్యదర్శి) మొదలగువారు కూడ కలరు.

పటమటలో జరిగిన ఆంధ్రదేశ గ్రంథాలయసంఘసభ్యుల సమావేశంలో ...

సత్యాగ్రహులను రాజకీయ ఖైదీలుగా చూడాలి

...

పెకింగ్ శాంతిసభకు ఆంధ్ర ప్రతినిధులు

ఏలూరు, సెప్టెంబరు 1: గత శుక్రవారం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగిన ఆంధ్రరాష్ట్ర శాంతిసంఘ కార్యవర్గ సమావేశంలో ఈ క్రిందివారు పెకింగ్ నగరంలో జరగబోయే శాంతిసభలకు ఆంధ్ర ప్రతినిధివర్గంగా ఎన్నుకోబడ్డారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎం. ఎల్. ఏ. ఆం. రా. శాంతి సంఘాధ్యక్షుడు, శ్రీ రాటకొండ నరసింహారెడ్డి, శ్రీమతి వి. విమలాదేవి-ఏలూరు, శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ఎం.ఎల్.ఏ., శ్రీ ఎం.ఏ. సుబ్బారావు; శ్రీ శాపీ ధర్మారావు, శ్రీ శ్రీరంగం శ్రీనివాసరావు, శ్రీకోవెల గంటి కుటుంబరావు, శ్రీ పి. వి. రాఘవయ్య, శ్రీ టి. ఎన్. విశ్వనాథరెడ్డి ఎం. పి., డాక్టర్ విశ్వనాథం, డాక్టర్ చెలికానికమల, ఏ. పోలయ్య, డి. వి. కృష్ణశర్మ, వసల సత్యనారాయణగారలు.

పై వారిలో ఎవరైనా వెళ్లడానికి వీలులేకపోతే ఈ క్రిందివారిని పంపేందుకుఎన్నుకున్నారు. శ్రీ రామానుజం, శ్రీమతి డి. అనసూయ, శ్రీ గట్టుపల్లి అంజనేయులు, శ్రీ ఎం. ఎస్. సుబ్రహ్మణ్యం— ఈ క్రిందవారు పరిశీలకులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ కె. నారాయణరాజు, శ్రీ మల్లయ్యలింగం, శ్రీ జె. వి. గంగాధరరావు.

ఈ ప్రతినిధివర్గానికి ఈ ఉదయం ఆంధ్రరాష్ట్ర శాంతిసభల సభావేదిక మీద శ్రీ జవ్వాది లక్ష్మయ్యనాయుడుగారి అధ్యక్షతను వీడ్కోలు యివ్వబడింది. శ్రీ యలమంచిలి శాలకోటయ్యగారు పెకింగ్ శాంతి సభలను గురించి వివరించి, ఆంధ్ర ప్రతినిధివర్గం అధిక సమర్థతతో తమ అభిప్రాయాలను వ్యక్తీకరించగలదని ఆశిస్తున్నామన్నారు. (స్వ. వి.)

టెక్కలి తాలూకా ఆహార ఉత్పత్తి సంఘ సమావేశం

టెక్కలి తాలూకా ఆహార ఉత్పత్తి సంఘసమావేశం ఆగస్టు 25 న డిప్యూటీ తాసిల్దారుగారి అధ్యక్షతను జరిగింది. ...

అక్కిరెడ్డి గ్రామంపై ప్రొహిబిషన్ దాడి

...

అనంతపురం జిల్లాలో అనావృష్టి

అధికాహారోత్పత్తి కార్యక్రమానికి దెబ్బ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఆగస్టు 30: జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎ. వి. ఆదిశేషారెడ్డిగారు. 1951-52 సం॥ మందు అనంతపురం జిల్లాలో వ్యవసాయశాఖ కృషిని సమీక్షిస్తూ క్షామపరిస్థితులవల్ల అధికాహారోత్పత్తి కృషికి దెబ్బతగిలిందని వెల్లడించారు. ఎంతటి ప్రచారం చేసినప్పటికీ వర్షాలు అతిసరిగా లేనందున, ఆహారపంటలు, వాణిజ్యపంటలు ఏటాకన్న చాలా తక్కువపండాయి. పంటభూమి విస్తీర్ణంకూడా మామూలుకంటె తగ్గింది. వ్యవసాయదారులకు వాణిజ్యపంటలు వేయడం ఇంకా సాగిస్తూ రావడం చేతే, వర్షాలు లేనందున విపరీతనష్టానికి గురియైనారు.

వరిపంట పండించే భూ విస్తీర్ణంలో యీ యేడు 40 వేలఎకరాలు తగ్గినది. జొన్న, కొర్ర, సజ్జపంటలు వేసే ...

... రకాలమొక్కలు, గింజలు, పండ్లచెట్ల అంట్లు, 230 ఔన్సుల కివాలీహార గాయల గింజలు, 9 పౌ॥ ఇంగ్లీషు కూరగాయల విత్తనాలు సరఫరా చేశారు. ఎరువులు కొనుక్కునేందుకు వ్యవసాయశాఖవారు రైతులకు దాదాపు లక్ష రూ. లు, వ్యవసాయపనిముట్లు కొనుక్కునేందుకు 8450 రూ. లు అప్పలిచ్చారు. 550 ఎకరాలలో పంటకు పురుగుపడగా 60 క్రిమినిర్మూలక ప్రదర్శనాలు ఆవిజరిపి పురుగుబాధ నివారించగలిగారు.

కీ॥ శే॥ కె.పి. సుబ్రహ్మణ్యశర్మ గారు

కర్నూలుజిల్లా ప్రముఖ కాంగ్రెసు వాది

నంద్యాల, సెప్టెంబరు1: కర్నూలు జిల్లా ప్రముఖ కాంగ్రెసువాది కె. పి. సుబ్రహ్మణ్యశర్మగారు గుండెజబ్బువలన క్రితం 27 వ తేదీ బుధవారంనాడు చనిపోయారు.

శర్మగారు అనంతపురంజిల్లాఇల్లూరు గ్రామంలో 1890 లో జన్మించారు. పండిత గోపాలాచార్యులుగారివద్ద మద్రాసు ఆయుర్వేద కళాశాలలో వైద్యవిద్య నభ్యసించి, అచంట లక్ష్మీపతిగారు ప్రారంభించిన ఆయుర్వేద ఫార్మసీలో కొంతకాలం పనిచేశారు. అనంతపురంలో వైద్యవృత్తి చేస్తుండగా గాంధీజీపిలుపువిని కాంగ్రెసులో చేరారు. 1930 నుండీ నంద్యాలలో వైద్యవృత్తి చేస్తున్నారు. అనేక సంవత్సరాలు రాష్ట్ర కాంగ్రెసు సభ్యుడుగా ఉన్నారు. ధన్వంతరి, మీనాకిని, కామోదకి అను పత్రికలకు కొంతకాలం సంపాదకత్వం వహించారు. 1938 లో జిల్లాకాంగ్రెసు కార్యదర్శిగా, 1942 లో అసెంబ్లీ కార్యదర్శిగా పనిచేశారు. 1941 వ్యక్తిసత్యాగ్రహంలో పాల్గొని 6 నెలల శిక్ష అనుభవించారు.

సంతాపసభ

నంద్యాల పట్టణ కాంగ్రెసు సంఘవారు యీ ఆదివారంనాడు బ్రహ్మానందీశ్వరాలయములో బహిరంగసభ జరిపి శర్మగారి మృతికి సంతాపం ప్రకటించారు.

...

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street Madras.